# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 24, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## యూనిట్ల గ్రౌండింగ్‌లో పారదర్శకత పాటించాలి

బ్యాంకర్లు లబ్దిదారులకు ఇబ్బందులు పెట్టొద్దు

సూర్యాపేట జిల్లా కలెక్టర్ యస్. మోహన్‌రావు

2లో...





## ఆరోగ్య తెలంగాణ దిశగా.. అడుగులు

- గ్రామీణ ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు
- పల్లె దవాఖానాల ఏర్పాటుకు చర్యలు
- పక్కా భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు

**నడిగూడెం, ప్రభాతవార్త :** పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలు, వ్యాపిస్తున్న రోగాలను గుర్తించిన ప్రభుత్వం గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇప్పటికే కొన్ని గ్రామాలలో పల్లె దవాఖా నాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం ప్రారంభించారు. గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసేందుకు ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చింది. పక్కా భవనాలు కూడా నిర్మించేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. ఒక్కొక్క పక్కా భవనానికి రూ.20 లక్షలు మంజూరు చేయాలని నిర్ణయించి కొన్ని పల్లె దవాఖానాలకు పక్కా భవ నాలు నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు చేసింది. ఒక్కొక్క దవాఖానాకు 250 గజాల స్థలాన్ని కేటాయించారు. పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల సహకారంతో స్థలాలను ఎంపిక చేసి వైద్య ఆరో గ్య శాఖకు అప్పగించారు. దీంతో దవాఖానాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

2లో...

## నిధుల విడుదలలో.. జాప్యం !



2 లో..

నిధుల లేమితో గ్రామాలుకొట్టుమిట్టాడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి నిధులు ఆగష్టు వరకు ప్రతి నెలా మంజూరు చేస్తూ వచ్చింది. గత సెప్టెం బర్ నుండి విడుదల ప్రక్రియ నిలిచిపోయింది. ఇటీవల కేంద్రం నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైనా సర్పంచ్‌ల ప్రమేయం లేకుండానే చెల్లింపులు జరిగిపోవడం గమనార్హం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు విడుదల లేక సర్పంచ్‌లు ఆర్థికంగా చతికిలపడ్డారు. కొందరు అప్పులు చేసి పల్లె ప్రగతి పనులు చేపడుతుండగా ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని పంచాయతీల్లో సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు తప్ప మిగతా ఆదాయం అంతంతమాత్రంగా ఉన్న పంచాయతీలలో సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు కూడా రాకపోవడంతో అధికార పార్టీ సర్పంచ్‌లు ఆగ్రహంతో ఉన్నా వారి ఆవేదనను మాత్రం బయటకు చెప్పడం లేదు. నిధులు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూడడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. –చిట్యాల రూరల్, ప్రభాతవార్త

- పల్లె ప్రగతికి అవరోధం
- కుంటుపడుతున్న పల్లె పాలన
- నెలల తరబడి నిధులు రాక ఇబ్బందులు
- పల్లెల్లో పేరుకు పోయిన సమస్యలు
- చేసిన పనులకు విడుదల కాని డబ్బులు
- కొన్ని పంచాయతీల్లో జీతాలు చెల్లించలేని పరిస్థితి
- సర్పంచ్‌ల పరిస్థితి ప్రశ్నార్థకం

## రూ.కోట్లు వెచ్చించినా.. తీరని కష్టాలు





2లో...

- ఇరుకుగా శాలిగౌరారం - గురజాల రోడ్డు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

శాలిగౌరారం, ప్రభాతవార్త

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అనే చందంగా తయారైంది మండలంలోని శాలిగౌరారం-గురజాల, గురజాల -చిత్తలూరు, శాలిగౌరారం - భైరవునిబండ గ్రామాల మధ్య బిటి రోడ్ల పరిస్థితి. ఈ రోడ్డుపై నిత్యం వాహనాల రాకపోకల సంఖ్య పెరుగుతుండడంతో రోడ్ల మరమ్మతులతో



2లో...

## నేరాల నియంత్రణకు పోలీసులు కృషి చేయాలి

**ఎస్పీ రాజేంద్రప్రసాద్**

తుంగతుర్తి, పిబ్రవరి 23, ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాలు నియంత్రణ కోసం పోలీసులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం

## పదిలో మెరుగైన ఫలితాలు రాబట్టేలా కృషి చేయాలి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపి పదవ తరగతి ఫలితాల్లో అధిక శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ పరిశీలకులు ఆర్. మంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక కట్టా సాయిభవాని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి

2లో...



విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పదవ తరగతిలో గతంలో 11 పేపర్లు ఉండేవని, వాటికి బదులుగా ఆరు పేపర్లు అయిన సందర్భంగా ఉపాధ్యాయులకు

## ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే నూరేళ్లు జీవించగలుగుతారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. నేటికీ ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యాన్ని కోరుకుంటూ పది కాలాల పాటు జీవించాలనుకుంటారు. ప్రభుత్వాలు కూడా ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వైద్య ఆరోగ్య రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతుంది. ప్రజలంతా ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే దేశం కూడా సంపూర్ణమైన ఆరోగ్య దేశంగా గుర్తించబడుతుంది. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన వైద్య ఆరోగ్య సేవలు నేడు గ్రామాలకు సైతం విస్తరించాయి. ఎలాంటి జబ్బులు వచ్చినా గ్రామాల నుండి వైద ్యం నిమిత్తం పట్టణాలు, నగరాలకు వెళ్లి నానా ఇబ్బందులు పడ్డారు. ఆర్థికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు. రోజు రోజుకు జనాభా పెరుగుతుంది. అందుకు అనుగుణంగా అవసరాలు కూడా పెరుగుతున్నాయి. కొత్త కొత్త జబ్బులు వసు ్తన్నాయి. ప్రజల ఆహారపు అలవాట్లు కూడా మారుతుండడంతో జనం వివిధ జబ్బులకు గురవుతున్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రుల పాలవుతున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వైద్య సేవలు అందుబాటులో లేక ఎంతో మంది నరకయాతన అనుభవించారు. ఈ నేపథ్యంలో పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలు, వ్యాపిస్తున్న రోగాలను గుర్తించిన ప్రభుత్వం గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇప్పటికే కొన్ని గ్రామాలలో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం ప్రారంభించారు. ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పిహెచ్‌సిలు) ఉన్నాయి. అంతే కాకుండా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు కూడా ఉన్నాయి. గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చింది. పక్కా భవనాలు కూడా నిర్మించేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. ఒక్కొక్క పక్కా భవనానికి రూ.20 లక్షలు మంజూరు చేయాలని నిర్ణయించి కొన్ని పల్లె దవాఖానాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు చేసింది. ఒక్కొక్క దవాఖానాకు 250 గజాల స్థలాన్ని కేటాయించారు. పంచాయితీరాజ్, రెవిన్యూ శాఖల సహకారంతో స్థలాలను ఎంపిక చేసి వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు. దీంతో దవాఖానాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే నమూనాతో ఆధునిక హంగులతో నూతన సాంకేతికతతో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు భాద్యతలు చేపట్టినప్పటి నుండి సదరు శాఖలో వినూత్న కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశ్యంతో పల్లె దవాఖానాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వీటిల్లో ఎంఎల్‌హెచ్‌పి వైద్యులు, స్టాఫ్ నర్సులను నియమించారు. దవాఖానాలకు స్వంత భవనాల నిర్మాణ పనుల భాద్యత పంచాయితీరాజ్ శాఖకు అప్పగించింది. కొన్ని భవనాలు పూర్తి కాగా మరికొన్ని భవనాలు నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయి. ఒక హాల్, రెండు గదులు, స్టోర్ రూమ్స్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పిస్తూ భవనాలను నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో బస్తీ దవాఖానాలు విజయవంతం కావడంతో పల్లె దవాఖానాలను కూడా ప్రారంభించారు. ఆరోగ్య తెలంగాణ దిశగా రాష్ట్రం అడుగులు వేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసి ప్రాథమిక స్థాయిలోనే వ్యాధి నిర్ధారణ చేసి చికిత ్సలు అందించేందుకు ప్రభుత్వం పల్లె దవాఖానాల ప్రారంభానికి ముందుకు వచ్చింది. డాక్టర్లు, సిబ్బంది నియామకం కూడా ప్రభుత్వం చేపడుతుంది. దీంతో నాణ్యమైన సేవలు గ్రామీణ ప్రజలకు అందనున్నాయి. పల్లె దవాఖానాల్లో అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షల శాంపిల్స్ సేకరించి వాటిని డయాగ్నస్టిక్స్‌కు పంపుతారు. వ్యాధి నిర్ధారణ ఫలితాలను బట్టి డాక్టర్లు అవసరమైన చికిత్సలు అందిస్తారు. వ్యాధి తీవ్రతను బట్టి అవసరమనుకుంటే కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. ఇక నుండి ప్రజలు వైద్య సేవల నిమిత్తం పట్టణాలకు వెళ్లకుండా పల్లె దవాఖానాలకు వెళ్లి చికిత్సలు చేయించుకునే అవకాశం కలిగింది. ఏది ఏమైనప్పటికీ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది ఒక మంచి అవకాశంగా పేర్కొనవచ్చు.

## నిధుల విడుదలలో జాప్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

మండలంలోని బోయగుబ్బకు అనుబంధంగా ఉన్న మొగిలిదొరి గ్రామాన్ని కలిపి నాలుగేళ్ల కింద బోయగుబ్బ గ్రామపంచాయితీ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పడిన గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు సంబరాలు చేసుకున్నారు. ఆ గ్రామపంచాయితీ పరిధిలో జనాభా 1100. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి ద్వారా సుమారుగా రూ. 97 వేలు వరకు విడుదల చేసింది. అందులో నుండి రూ. 15 వేలు ట్రాక్టర్ అప్పు, పంచాయితీ సిబ్బంది జీతాలు రూ. 25 వేలు, కరెంట్ బిల్లులు రూ. 8 వేలు, కార్యాలయం అద్దె రూ. 1500, ట్రాక్టర్ డీజిల్‌కు రూ. 9 వేలు చెల్లించాలి. మిగతా పనులకు మిగిలేది సుమారుగా రూ. 38,500. ఇవి రెండు గ్రామాలకు వినియోగించాలంటే ఇబ్బందిగా మారింది. ఇప్పుడు అవి కూడా నెలలుగా విడుదల కాకపోవడంతో ఏ పని చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ ఒక్క చోటనే కాదు గ్రామపంచాయితీలు అన్నింటిలోనూ ఇదే సమస్య. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి నిధులు ఆగస్టు వరకు ప్రతి నెల మంజూరు చేస్తూ వచ్చింది. గత సెప్టెంబర్ నుండి విడుదల ప్రక్రియ నిలిచిపోయింది. ఇటీవల కేంద్రం నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైనా సర్పంచ్‌ల ప్రమేయం లేకుండానే చెల్లింపులు జరిగిపోవడం గమనార్హం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు విడుదల లేక సర్పంచ్‌లు ఆర్థికంగా చతికిలపడ్డారు. కొందరు అప్పులు చేసి పల్లె ప్రగతి పనులు చేపడుతుండగా ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని పంచాయితీల్లో సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు తప్ప మిగతా ఆదాయం అంతంతమాత్రంగా ఉన్న పంచాయితీలలో సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు కూడా రాకపోవడంతో అధికార పార్టీ సర్పంచ్‌లు ఆగ్రహంతో ఉన్నా వారి ఆవేదనను మాత్రం బయటకు చెప్పడం లేదు. నిధులు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూడడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు.

**నిధుల కోసం తప్పని ఎదురుచూపులు....**

గతంలో చెప్పినట్లుగానే ప్రతి నెలా గ్రామపంచాయితీలకు నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు నెలలుగా పట్టించుకోకపోవడంతో పాలకవర్గాలకు ఎదురుచూపులే మిగిలాయి. జనాభా ప్రాతిపదికన పల్లె ప్రగతి నిధులను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. కానీ ఇవి చేరడం లేదు.

**చతికిలపడుతున్న గ్రామపంచాయితీలు....**

చిన్న పంచాయితీలకు ఆస్తి పన్ను వచ్చేది తక్కువే. దీంతో కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతాలు, ట్రాక్టర్ కిస్తీలు, నిర్వహణ ఖర్చులు చెల్లించేందుకు సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త పంచాయితీలు చిన్న గ్రామంతో పాటు అనుబంధ గ్రామాలే కావడంతో అధిక శాతం నిరుపేదలే ప్రథమ పౌరులుగా ఉన్నారు. ప్రగతి పనుల నిర్వహణకు ఇతర ఆదాయ మార్గాలు లేక వీరు నిస్తేజంగా ఉండిపోతున్నారు.

**చెక్కులు ఇస్తున్నా పాస్ కావడం లేదు....**

పెద్ద గ్రామపంచాయితీల్లో ఆస్తి పన్ను, ఇతర ఆదాయ మార్గాలతో నిధులు సమకూర్చుకోవడం ద్వారా కొంత ఇబ్బంది ఉండడం లేదు. జీతాలు, కరెంట్ బిల్లుల లాంటివి చెల్లిస్తున్నారు. కానీ ఎలాంటి ఆదాయ మార్గాలు లేని చిన్న గ్రామపంచాయితీలకే ఇబ్బందిగా మారాయి. దీంతో నిర్వహణ మరీ అధ్వాన్నంగా తయారైంది. కొన్ని గ్రామపంచాయితీ ఖాతాల్లో నిధులు ఉన్నా లేనట్లుగానే మారింది. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సర్పంచ్‌లు చెక్కులు ఇస్తున్నారు. ట్రెజరీలో బిల్లులు పాస్ కావడం లేదు. దాదాపు ఐదారు నెలలుగా ఇదే తీరు కొనసాగుతుంది.

**సర్పంచ్‌లకు అప్పులే దిక్కు....**

పంచాయితీలకు ప్రభుత్వం విడుదల చేసే నిధులు ముందుగా జిల్లా పంచాయితీ కార్యాలయానికి చేరేవి. అక్కడి నుండి జిల్లా ఖజానా శాఖకు బిల్లులు పంపేవారు. జిల్లా ఖజానా కార్యాలయం నుండి ఉప కోశాగారాలకు, అక్కడి నుండి గ్రామపంచాయితీ ఖాతాలకు నిధులు జమ చేసే పరిస్థితి ఉండేది. ఈ ప్రక్రియ పూర్తికి సమయం ఎక్కువగా పడుతుందని గుర్తించిన ప్రభుత్వం గత సంవత్సరం కిందట ఆ పద్దతిలో మార్పులు చేశారు. పంచాయితీరాజ్ కమీషన్ కార్యాలయం నుండి గ్రామపంచాయితీ ఖాతాలకు నిధులు సర్దుబాటు చేస్తున్నారు. ఆదాయ వనరులు లేని గ్రామపంచాయితీలకు పల్లె ప్రగతి నిధులే దిక్కు. ట్రాక్టర్ కిస్తీలు, పారిశుద్య సిబ్బంది వేతనాలు, వీధి దీపాలు, తాగు నీటి నిర్వహణకు ఈ నిధులను ఉపయోగిస్తున్నారు. నిధుల విడుదలలో జాప్యం జరుగుతుండడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలి: కంచర్ల సునీత వెంకట్‌రెడ్డి, సర్పంచ్, బోయగుబ్బ**



కొత్తగా గ్రామపంచాయితీ ఏర్పడింది. పల్లెప్రగతి కింద ప్రత్యేక నిధులు రావడం లేదు. జనాభా ప్రాతిపదికన వచ్చే నిధులు ట్రాక్టర్, కరెంట్, సిబ్బంది జీతాలు తదితర ఖర్చులకే సరిపోతున్నాయి. నిధులు లేకపోవడంతో గ్రామంలో అభివృద్ధి పనునలు చేయలేకపోతున్నాం. గ్రామంలో మురుగు కాలువలు, సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పంచాయితీల అభివృద్ధికి అండగా నిలవాలి.

## యూనిట్ల గ్రౌండింగ్‌లో పారదర్శత పాటించాలి

**సూర్యాపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ యస్. మోహన్‌రావు బ్యాంకర్లు, జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం సమావేశ మందిరంలో బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడూత ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆదిశగా బ్యాంకర్లు పంట రుణాలను అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బాంక్ మేనేజర్ బాపూజీ, ఆర్‌బీఐ ఎజీఎం సాయి చరణ్, నాబార్డ్ ఏజీఎం సత్యనారాయణ, ఎస్‌బీఐ ఏజీఎం కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు వెచ్చించినా తీరని కష్టాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పాటు విస్తరణ విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు, వాహనదారులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతా ల్లో రవాణా వ్యవస్థ మెరుగుపర్చడానికి ప్రభుత్వం పక్కా రహదారి నిర్మాణా నికి నిధులు విడుదల చేస్తున్నా పనుల్లో మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతుంది. అధికారుల అనాలోచిత చర్యల వలన తారు రోడ్డు నిర్మాణం ఏళ్లుగా కొనసాగుతుంది. మూడు ముక్కలుగా చేసి రెండు భాగాలను పూర్తి చేసి మిగతాది మధ్యలో వదిలేశారు. దీంతో కోట్లాది రూపాయలు వెచ్చించినా రహదారి పూర్తి కాలేదు. వాహనదారులు, ప్రయాణీకులకు రవాణా కష్టాలు తప్పని దుస్థితి నెలకొంది. ఉదయం వేళల్లో అయితే జాగ్రత్తగా వాహనాలు నడిపి గమ్యానికి చేరుకుంటున్నప్పటికీ రాత్రి సమయాల్లో రోడ్లపై ఏర్పడిన గుంతలకు తోడు ఎదురుగా వచ్చే వాహనాల వెలుతురుతో రోడ్డు సరిగా కనిపించకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అంతే కాకుండా నిత్యం ఇసుక ట్రాక్టర్లు పోవడం ద్వారా రోడ్లు మొత్తం గుంతలు, కంకర తేలిపోతున్నాయి. కడపర్తి - శాలిగౌరారం రోడ్డును మండల కేంద్రం వరకు సుమారు 13 కిలోమీటర్ల వరకు రెండు వరుసల రోడ్డు నిర్మాణం చేపట్టారు. నిధులు చాలక శాలిగౌరారం - గురజాల, జరజాల, చిత్తలూరు మధ్య సుమారు 16 కిలోమీటర్లు రహదారి పనులు నిలిచిపోయాయి. బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుందనే సాకుతో గుత్తేదారులు పనులు చేపట్టడానికి ఆసక్తి చూపడం లేదని సమాచారం. మిగిలిన తారు రోడ్డు పనులను పూర్తి చేయాలని పలుమార్లు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రహదారిని పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

## నేరాల నియంత్రణకు కృషి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి మాట్లాడారు. ఈ మేరకు స్టేషన్‌లో ఉన్న పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులకు నేరాల నియంత్రణతో పాటు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీ నాగ భూషణం, సీఐ నాగార్జున గౌడ్, మద్దిరాల నూతనకల్, తుంగతుర్తి ఎస్‌ఐలు డానియల్ వెంకన్న, ప్రసాద్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదిలో మెరుగైన ఫలితాలు రాబట్టేలా కృషి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

విద్యార్థులకు వాటి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులందరూ ప్రణాళికాబద్దంగా సిద్ధం కావాలని, సమయాన్ని వృధా చేయవద్దన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక తరగతులను, పరీక్షల సమయంలో కూడా కొనసాగించాలన్నారు. పాఠశాలలో జరిగే సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ఎ, బి, సీ గ్రూప్‌లుగా విభజించి ప్రత్యేక భోదన చేస్తూ మెరుగైన ఫలితాలు రాబట్టేలా కృషి చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఆర్‌టి సైదిరెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ రామారావు, ప్రధానపాధ్యాయురాలు శివకుమారి, డిఆర్‌పి చారుగండ్ల రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసింహ స్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వ హించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధి కారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

పట్టణంలోని శ్రీరంగాపురంలో గల శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ 20వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భక్త జనసమూహం కన్నుల పండుగగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఆంజనేయస్వామి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కళ్యాణోత్సవాల్లో ప్రజల్లో ఆధ్యాత్మిక భావం, స్నేహభావాలు, శాంతి సామరస్యాలు పెంచుతాయన్నారు. గత 20 ఏళ్లుగా వైభవంగా వార్షికోత్సవం నిర్వహిస్తున్న కమిటీ వారిని అభినందించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా



ఆలయ అర్చకులు శాంతి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మాన్యుసూక్త విధానంతో తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, గణపతి పూజ, హనుమాన్ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితారెడ్డి, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, కోటేశ్వరరావు, వంకా నాగేశ్వరరావు, చిత్తలూరి ముత్తయ్య, కందుల వెంకట నర్సయ్య, వనపర్తి భద్రయ్య, పోలిశెట్టి రాము, గ్రామ పురోహితులు జొన్నభట్ల వెంకట నాగేంద్రశాస్త్రి, దేవాలయ అర్చకులు శ్రీమాన్ ఉంద్రుగొండ శ్రీనివాసాచార్యులు, ప్రవీణ్ ఆచార్యులు పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికులు, భక్తులు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనుల పట్ల హర్షం

*మునగాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఆకుపాముల - నర్సింహాపురం గ్రామాల మధ్య గల రోడ్డు మరమ్మత్తులు చేపట్టడం అభినందనీయమని సామాజిక ఉద్యమ కారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ నర్సింహాపురం నుండి ఆకుపాముల వరకు ఉన్న బిటి రోడ్డు ఎన్నో ఏళ్లుగా గుంతలమయంగా ఉండి ఆయా గ్రామాల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతూ మండల కేంద్రం, జిల్లా కేంద్రాలకు పలు పనుల నిమిత్తం వేళ్ల వారు చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం నుండి ఇదే గ్రామ బైపాస్ నుండి వచ్చే వారని తెలిపారు. ఈ రోడ్డుకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో నిధులు మంజూరు చేయించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టడం చాలా సంతోషించదగిన విషయమన్నారు. రోడ్డు మరమ్మత్తుల వలన సుమారు ఐదు, ఆరు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు ఆయన గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాలని బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ అన్నారు. మండలంలోని చాకిరాల గ్రామంలో గురువారం ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత ్వం సమర్థవంతంగా అమలు చేయడం లేదని విమర్శించారు. గ్రామీణ ప్రజల్లో కేంద్ర ప్రభుత ్వ పథకాల పట్ల ఆదరణ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వచ్చేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజా వ్యతిరేక



విధానాలను అవలంబిస్తున్న బిఆర్ఎస్‌కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జి రాంపల్లి చక్రం, మండల అధ్యక్షుడు యేలేటి వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్, నాయకులు లతీఫ్, నాగరాజు, బండారు శోభారాణి, శ్రీను, చరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపు సరికాదు

*నడిగూడెం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

విద్యుత్ సమస్యతో రైతులు ఇబ్బందులకు గురవుతుంటే సమస్యను పరిష్కరించాల్సింది పోయి రైతులు ఏర్పాటు చేసుకున్న ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపు సరికాదని మండల టిడిపి సీనియర్ నాయకులు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. పొద్దస్తమానం పొలాల వద్ద పడిగాపులు కాయకుండా రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను కొనుగోలు చేసుకుని మోటార్లకు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్‌శాఖ అధికారులు తొలగింపు చర్యలకు పాల్పడడం అన్యాయమన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు జరగడం లేదన్నారు. లోవోల్టేజితో బోర్లు, బావుల కింద సాగు చేసిన వరి పైర్లు ఎండిపోతున్నాయన్నారు. వరి పైర్లు దెబ్బతినకుండా ఉండేందుకు రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు ఏర్పాటు చేసుకున్నందున తొలగించవద్దన్నారు. అధికారులు ఈ విషయంలో పునరాలోచన చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు.

# ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి ఉత్సవాలు

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం సంత్ గాడ్గే బాబా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, నాయకులు బత్తుల ఉపేందర్, తాడేపల్లి గోవిందరావు, సంగిశెట్టి గోపాల్‌లు సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నలుగురు పారిశుద్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా గాంధీజి కంటే 10 సంవత్సరాలు ముందే పారిశుద్యం గురించి చెప్పడమే కాకుండా చీపురు పట్టి గ్రామాలను, దళిత వాడలను శుభ్రం చేసి ఆచరణలో చేసి చూపెట్టారన్నారు. విధులను కాక తన కీర్తనలతో మస్తిష్కాలను శుభ్రం చేసిన వాగ్గేయకారుడు అన్నారు. గుడికి బదులు బడిలో ఆధ్యాత్మికతను వెతికాడని, నిమ్నవర్గాల వారు చదువుకోవాలని, సారాయికి దూరంగా ఉండాలని, దేవతల పేరుతో చేసే హింసను వ్యతిరేకించాడు. సామాజిక న్యాయం కోసం పరితపించిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

మునగాల మండల పరిధిలోని మొద్దులచెరువు నందు మిషన్ భగీరథ పైప్‌లైనలు, వాల్వ్‌ల మరమ్మత్తుల కారణంగా నియోజకవర్గంలోని మునగాల, అనంతగిరి, నడిగూడెం, చిలుకూరు, కోదాడ మండలాల పరిధిలోని పలు గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో మరో రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ సబ్ ఇంజనీర్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సంబంధిత శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

# టెన్త్ ఇంటర్నల్ మార్కుల పరిశీలన


*నడిగూడెం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో గురువారం టెన్త్ ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు. విద్యార్థులు పూర్తి చేసిన ప్రాజెక్టు, ఫెయిర్ నోట్స్, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ మార్కులను అబ్జర్వేషన్ కమిటీ సభ్యులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. 20 మార్కులకు గాను సబ్జెక్టుల వారీగా ఎన్ని మార్కులు వేశారో చూశారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల విజ్ఞానాన్ని తెలుసుకున్నారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ టీమ్ కన్వీనర్ డాక్టర్ శరత్‌బాబు, టీమ్ సభ్యులు యలమర్తి శౌరి, మిరాజుద్దీన్, సంపత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక

*అనంతగిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని హనుమంతుని గుట్టపై నిర్మించిన సాయిబాబా మందిరం నూతన కమిటీని గురువారం ఎన్నిక చేశారు. స్థానిక సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, కొండపల్లి వాసు సమక్షంలో నూతన కమిటీ అధ్యక్షుడిగా ఓరుగంటి రమేష్, కార్యదర్శిగా సంగబోయిన శ్రీదేవి, ఉపాధ్యాయులుగా మూర్తి వెంకటేశ్వర్లును ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో డేగ కొండయ్య, పందిరి వీరయ్య, కక్కిరేణి రామారావు, అంతయ్య, ప్రభాకర్, కుమార్, హితేష్, బాపూజిరెడ్డి, లచ్చయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి ఆర్థిక విరాళం అందజేత

*మునగాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గురప్ప స్వామి, ఎలమంచమ్మతల్లి, లింగమంతుల స్వామి దేవాలయాలకు గ్రామానికి చెందిన కోలా వారి కుటుంబ సభ్యులు సంప్రదాయంగా వస్తున్న ఆచారం ప్రకారం ఎలమంచమ్మతల్లి యాట కమిటీ తరపున రూ. 40 వేలను గురువారం గ్రామ సర్పంచ్ లొడంగి సంజీవ్, గురప్ప కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోల మల్సూర్, కోలా ఉపేందర్‌రావు, కోల వెంకటేశ్వర్లు, కోల శ్రీరాములు, కోల ఆంజనేయులు, నర్సింగ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలోని అంబాల మరిపడిగ, గంగాపురం గ్రామాల్లో ఉచిత నట్టల నివారణ పంపిణీ గుండాల మండలంలోని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అంబాల గంగాపురం మరిపడిగ గ్రామాల్లో సుమారు 4300 గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల భాసిరెడ్డి, దుంపల శ్రీనివాస్, దార సైదులు, మండల పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ యాకూబ్, పశు వైద్య సిబ్బంది, విఏ.రాజు, గోపాలమిత్ర, వంగూరి గోవింద్, కృష్ణ, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు జాతరలో 6లక్షల మంది భక్తులకు అన్నదానం

మేళ్ళచెరువు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమాలలో ఆరు రోజులపాటు శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో, ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో, సాముల జైపాల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, గండా లింగయ్య ఆధ్వర్యంలో సుమారుగా 6 లక్షల మంది భక్తులకు అన్నదానం, అన్నప్రసాద కార్యక్రమాలను వితరణ చేశారు. జాతర రోజున గ్రామప్రజలందరికీ కుటుంబ భోజనాలను ఏర్పాటు చేశారు. అన్నదానం దాతలను భక్తులందరు అభినందించి ఆశీర్వదించారు.

## వాలీబాల్ యూత్ విజేతలకు బహుమతులు

నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని దిర్శించర్ల గ్రామంలో వాలీబాల్ యూత్ ఆధ్వర్యంలో 18, 19, 20 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో గెలుపొందిన వారికి నగదు, షీల్డ్ బహుమతిగా అందజేశారు. ప్రథమ బహుమతి వరంగల్ జట్టు రూ.25 వేలు నగదుతోపాటు షీల్డ్, ద్వితీయ బహుమతి వెంకటేష్ టీంరూ.20 వేలతోపాటు షీల్డ్, తృతీయ బహుమతి నందిపాటి కిరణ్ టీం రూ.15,011లు, నాల్గవ బహుమతి త్రిపురారం టీం రూ.10 వేలతోపాటు షీల్డ్ పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ఉపాధ్యక్షులు తాళ్లూరి లక్ష్మినారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణం పాండయ్య, ఆకుల జగతయ్య, మిడతపల్లి శ్రీనివాస్, కుంటిగొర్ల లింగయ్య, రెఫరీగా ముక్కంటి యాదగిరి, సీతారాంరెడ్డి, విజయరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మొత్తం 44 జట్లు ఆటలో పాల్గొన్నాయి.

## సర్పంచ్ వైఖరి నిరసిస్తూ ఉప సర్పంచ్ సహా వార్డు మెంబర్ల రాజీనామా

దామరచర్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాలను నిరసిస్తూ ఉప సర్పంచ్ సహా వార్డుసభ్యులు రాజీనామా చేసిన సంఘటన గురువారం మండలంలోని బాలాజీనగర్ గ్రామపంచాయితీలో చోటు చేసుకుంది. సర్పంచ్ రవీందర్ తమ వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా గ్రామసభ నిర్వహించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ పనులు చేపడుతున్నాడని దీంతో తమ వార్డు ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఉప సర్పంచ్ వాంకుడోతు కమిలి, 4వ వార్డు సభ్యురాలు వాంకుడోతు నీలా, 6వ వార్డు సభ్యుడు వాంకుడోతు రమేష్‌లు తమ రాజీనామా పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకవైపు అభివృద్ధి పనులకోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తుండగా సర్పంచ్ వైఖరితో తమ వార్డులో మాత్రం ఎలాంటి అభివృద్ధి నోచుకోక ప్రజలకు తమ మొఖం చూపించుకోలేని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



# స్వయంభు సన్నిధిన కానుకల హుండీ లెక్కింపు

### - మేళ్ళచెరువు జాతరకు రూ.40 లక్షల 7వేల 720లు రాబడి

మేళ్ళచెరువు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో గురువారం కానుకల హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ భక్తులు సమర్పించిన కానుకల హుండీల ద్వారా రూ.10లక్షల 5వేల 841, దుకాణముల తైబజార్ ద్వారా రూ.10లక్షల 46వేలు, కొబ్బరికాయల వేలంపాట ద్వారా రూ.3లక్షల 60 వేలు, లడ్డుప్రసాదములు వేలం పాట ద్వారా రూ.2లక్షల 60వేలు, రూ.100 టికెట్ దర్శనం ద్వారా రూ.6లక్షల 70వేల700, రూ.20 టికెట్ దర్శనం ద్వారా రూ.3 లక్షల 75వేల 280, ప్రత్యేక దర్శనం టికెట్ ద్వారా రూ.1లక్ష 63వేల 800, రూ.500 టికెట్ ద్వారా రూ.11 వేల 500, కళ్యాణం టికెట్‌ల ద్వారా రూ.24 వేలు, కళ్యాణం కట్నాల ద్వారా రూ.27వేల 294, కొబ్బరిచిప్పల పాట ద్వారా రూ.36వేలు, దాతల విరాళముల ద్వారా రూ.21 వేయి 55, తలనీలాల ద్వారా రూ. 6వేల 250, మొత్తం మీద ఆలయమునకు రూ.40లక్షల 7వేల 720 రాబడి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్ వట్రా వెంకటరెడ్డి, ఎస్ఐ సురేష్‌యాదవ్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమేష్, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుం జయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆటోమేటిక్ స్టార్టర్లను తీసే ఆలోచన హేతుబద్ధం కాదు

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త




వ్యవసాయ విద్యుత్ మోటార్లకు ఉన్న ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన హేతుబద్ధంకాదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం నేరేడుచర్లలోనిసిపిఐ కార్యాలయం ప్రజాభవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, నేరేడుచర్ల మండలం సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐటియుసి నాయకులు గోరుగంతం శ్రీనివాస్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగిస్తే రైతులు రేయింబవళ్లు పొలాల దగ్గరే కాపలా కాయాల్సి వస్తుందని, తెలంగాణ ఏర్పాటుకు ముందు ఇలాంటి పరిస్థితే ఉండేదని, రాత్రి వేళల్లో మోటార్లు వేసేందుకు వెళ్లి అనేక మంది రైతులు విద్యుత్‌షాక్‌తో చనిపోయారన్నారు. రైతాంగానికి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 12 గంటలు కరెంట్ ఇస్తే సరిపోతుందని, ఆర్భాటాలకు పోయి 24 గంటలు ఇస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ఇపుడు గుడ్లు తేలేసిందన్నారు. 12 గంటలపాటు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తే ఆటోమేటిక్‌స్టార్టర్లతో రైతులకు పని ఉండదన్నారు. ఆటోమేటిక్ స్టార్టర్ల వల్ల నీరు వృధా అవుతుందని కొత్త మాటలు మాట్లాడుతున్నారని, ఏ రైతుకూడా మితిమీరి నీరు పొలాలకు ఉపయోగించుకోరన్నారు. కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టి 12గంటల పాటు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 12 గంటలపాటు కరెంట్ ఇవ్వకుండా స్టార్టర్లు తొలగిస్తే ఊరుకోబోమని రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలతో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## ఎద్దుల పందెములకు రూ.కోటి నగదు బహుమతులు పంపిణీ

మేళ్ళచెరువు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయప్రాంగణంలో బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమంలో భాగంగా ఆరు రోజులపాటు నిర్విరామంగా రాత్రింబవళ్లు వివిధ సైజులలో జరిగిన ఎద్దుల పందెములలో వివిధ సైజులకు చెందిన 86మంది ఎద్దుల పందెములు పోషకులకు మొత్తం మీద రూ.కోటి ల నగదు బహుమతులను, ట్రాక్టర్, బుల్లెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, జాతర కమిటిల సభ్యులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కస్తూరి బా గాంధీ పాఠశాలకు డిటిహెచ్ కనెక్షన్

తిరుమలగిరి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త




కస్తూరి బా పాఠశాలలో డిటిహెచ్ కనెక్షన్‌ను రెండు సంవత్సరాలపాటు ఉచిత కనెక్షన్‌తో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రామచంద్రంగౌడ్ తెలిపారు. దాత అమంచి కేదారి పెళ్లిరోజు సందర్భంగా డిటిహెచ్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కస్తూరి బా పాఠశాల పిల్లలకు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో పాటు స్నాక్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అయిత శ్రీను, సభ్యులు కృష్ణమాచారి, కస్తూరి బా ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

## ఆరోగ్య గర్భకోశ చికిత్స శిబిరం

నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామంలో గురువారం జీవాలకు, పశువులకు ఆరోగ్య గర్భకోశ చికిత్స శిబిరాన్ని ఎంపిపి లకుమళ్ల జ్యోతి, సర్పంచ్ గంట మల్లారెడ్డి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 29 దూడలకు నట్టలమందు, 24 జీవాలకు గర్భకోశ వ్యాధి చికిత్స, 18 జనరల్ కేసులకు చికిత్స చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రవినాయక్, తహసిల్దార్ సరిత, డా.శ్రీకాంత్, చారి, భాస్కర్, గోపాలమిత్రలు రామయ్య, సైదులు, భుజంగరావు, సాయికృష్ణ, రైతులు చినమల్లారెడ్డి, రంగారెడ్డి, పోతురాజు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలోని అంగన్‌వాడి పాఠశాలను, యుపిఎస్ పాఠశాలలను ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గుడ్లు, పాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు, సర్పంచు మన్నె పుష్పలత చిత్రసేనారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్, పాఠశాల హెచ్ఎం మంజువాణి తదితరులున్నారు. .

## ఆర్థిక సహాయం అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం కడీలబావితండాకు చెందిన కాట్రోతు లక్క(45) అనారోగ్యంతో మృతి చెందగా, ఆ గ్రామ మాజీ సర్పంచు కాట్రోతు సాగర్ సమకూర్చిన రూ.5 వేల నగదును గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరమార్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ, కిరణ్, సబిత, కవిత, రాధిక తదితరులున్నారు.

## ఒత్తిడిని అధిగమిస్తే ఉత్తమ ఫలితాలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



మానసిక ఒత్తిడిని అధిగమించడం ద్వారా విద్యార్థులు పరీక్షలలో ఉత్తమమైన ఫలితాలను పొందుతారని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత తెలిపారు. గురువారం పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పరీక్షలసమయాలలో కలిగే మాన సిక ఒత్తిడిని అధిగమించడానికి చేయవలసిన పనులను బోధించడం జరిగింది. పరీక్షల కు సిద్ధమవుతున్న సమయంలో విద్యార్థినీ విద్యార్థులు క్రమబద్ధమైన జీవితాన్ని అలవర్చుకోవాలని ఉదయాన్నే నిద్రలేవడం, సమయానికి భోజనం చేయడం, క్రమం తప్పకుండా చదవడం చేయాలని సూచించారు. ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం చేయడం, యోగా చేయడం మంచిదని ప్రతి చిన్న అనారోగ్యాన్ని పెద్దగా ఊహించుకొని ఆందోళనలకు గురికావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఆర్.మాధవి, క్యాంప్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాధాదుర్గ, పిల్లుట్ల సరిత, స్టాప్‌నర్స్ వీరమ్మ, ఆశా కార్యకర్తలు నాగమణి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ టాక్స్ రద్దు చేయాలి

*తిరుమలగిరి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



ఒకేషనల్ టాక్స్ రద్దు చేయాలని తిరుమలగిరి మార్కెట్ అత్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం బంద్ నిర్వహించారు. ప్రభుత్వం ఒకేషనల్ టా క్స్ నిర్వహించడం వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు మార్కెట్ బంద్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆత్తి సభ్యులు సామాంజ నేయులు, గజ్జుల శేఖర్, ప్రసాద్, ఉపేందర్, సతీష్‌రెడ్డి, అత్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై బిజెపి పోరాటం : పోరెడ్డి కిషోర్‌రెడ్డి

*బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



జుప్రజా సమస్యలపై బిజెపి పోరాటం చేస్తుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌రెడ్డి అన్నారు. ప్రజాగోస బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌లో భాగంగా మండలంలోని బట్టుగూడెంలో 124,125 బూత్ శక్తి కేంద్ర ఇంచార్జీ బారిగల రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి గ్రామంలో ప్రతి బస్తీలో కార్నర్ మిటింగ్‌లు ఏఆర్పటు చేసి స్థానిక సమస్యలపై ప్రజల తరపున పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం గురించి ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల వైఫల్యాలను ప్రజలకు వివరించి రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. బిజెవైఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్‌రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్దిలో వెనుకబడిందని, పాలనలో విఫలమైన కేసిఆర్‌ను ప్రజలు రాబోయే రోజుల్లో గద్దె దించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుయు దాసమోని వెంటకేశం, బూత్ అద్యక్షులు బొమ్మగాని విశ్వనాథ్, రాసాల వెంకటేశం, బానోతు లింగా నాయక్, పిట్టల అశోక్, సుర్కంటి జంగారెడ్డి, వెంపటి సుదర్శన్, చేవగోని గణేష్, సత్యనారాయణ, సారాజు లక్ష్మణ్, సాయి, కొండల్, విజయ్, రాజు, శ్రీను, పాండు తదితరులున్నారు.

## దివీస్ స్కూల్ బ్యాగులు, హార్లెక్స్ ప్యాకెట్ల పంపిణీ

*చౌటుప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. దివీస్ యాజమాన్యం తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా॥ శశిధర్ ఆద్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు సమకూర్చిన ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దివీస్ యాజమాన్యం విద్యార్థులకు సమకూర్చిన నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, హార్లిక్స్ ప్యాకెట్లును ఆయన అందజేశారు. అదే విధంగా తాళ్లసింగారంలో ఉచిత పశువైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి డా॥ శ్రావణ్‌కుమార్ ఆద్వర్యంలో పశులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బత్తుల స్వామి, ప్రధానోపాద్యాయులు హర్షవర్ధన్‌రెడ్డి, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంటకరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ తదితరులున్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి : జెడ్పీటిసి ప్రణిత పింగల్‌రెడ్డి

*బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*




విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి అన్నారు. స్నేహిత కార్యక్రమాన్ని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి బృందం విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పౌష్టికాహారం పరిశుభ్రత, వ్యక్తిగత రక్షణ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర భంగా జెడ్పీటిసి ప్రణిత మాట్లాడుతూ ఉపాధ్యాయుల సూచన మేరకు ఉన్నతమైన క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. ఉప సర్పంచు దస్తగిరి మాటా డుతూ విద్యార్థులందరూ ప్రబుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు బి.వెంకట నర్సి ంహారెడ్డి మాట్లాడుతూ ప్రబుత్వం అందిస్తున్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి బృందం మహాలక్ష్మీ, సునిత, ధనలక్ష్మీ, రేణుక, సుజాత, గ్రాస్‌పాలినా తదితరులున్నారు.


## గూడూరులో స్నేహిత ఫేజ్-2 ప్రారంభం

*బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రూపొందించిన స్నేహిత ఫేస్-2 పిల్లల అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గూడూరు ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో గురువారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, డిహెచ్ఓ అన్నపూర్ణ, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఉపాధ్యాయ బృందం, పంచాతయీ సెక్రటరీ, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

## లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ గంగనబోయిన ఐలయ్య ఇటీవల రోడ ఉడ ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులో ఉన్న విషయాన్ని గుర్తించిన తోటి లారీ డ్రైవర్లు గ్రామంలోని లారీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో మృతుని కుటుంబానికి సమకూర్చిన రూ.65,800ల ఆర్థిక సహాయంను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పిసాటి జంగారెడ్డి, ఓనర్స్ అసోసియేషన్ అద్యక్షులు పల్లె లింగస్వామి, బద్దం కృష్ణ, బద్దం సోమయ్య, బద్దం రాజు, ఉయ్యాల లింగస్వామి, గంగనబోయిన శ్రీశైలం తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన నిమ్మల లాలయ్య కుమార్తె వివాహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు పిఆర్ ఫౌండేషన్ ద్వారా సమకూర్చిన రూ.20 వేల ఆర్థిక సహాయంను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, బిజవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్‌కుమార్, దేవరుప్పల శ్రీధర్, వెంపటి సుదర్శన్, దికొండ సత్యనారాయణ, పెంచికాల సాయిప్రసాద్ తదితరులున్నారు.

## బిజేపీ ఆధ్వర్యంలో ప్రజాఘోష కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**




మండలంలోని రాయిపల్లి గ్రామంలో గురువారం బిజేపీ ఆధ్వర్యంలో ప్రజాఘోష బిజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ బిజేపీ నాయకులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని రాష్ట్ర ప్రభుత్వం తానే అభివృద్ధి చేస్తున్నట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. గ్రామాలలో సీసీ రోడ్లు, రైతువేదికలు, వైకుంఠదామాలు వంటి పథకాలను బిజేపీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపీ అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, నాయకులు బొబ్బిలు ఇంద్రారెడ్డి, నాగం సత్తిరెడ్డి, గజరాజు కాశీనాథ్, శ్రీనివాస్, నాతి భిక్షపతి, కొర్ర మహేష్, రవీందర్, నరేష్, పీ.రవీందర్, లోడి వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు విరాళం అందజేసిన నేచర్ యూత్

**వలిగొండ ప్రభాతవార్త:**



నేచర్ యువసేన ఆధ్వర్యంలో గోపరాజుపల్లి ప్రైమరీ స్కూల్ పెయింట్ కొరకు 26 జనవరి 2023 గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేచర్ యువసేన ప్రధాన కార్యదర్శి సలిగంజి స్వామి ప్రకటించిన రూ.10వేలు నేచర్ యువసేన అధ్యక్షులు సలిగంజి ఆంజనేయులు సూచన మేరకు ఉపాధ్యక్షులు సలిగంజి వృద్ధి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డికి ఇచ్చారు. ముందుముందు ఇంకా సహాయ సహకారాలు ఉంటాయని ఉపాధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సలిగంజి నరేష్, సలిగంజి కృష్ణకుమార్, సలిగంజి విశ్వతేజ, వనం జనార్ధన్, సలిగంజి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న గ్రామసింహాలు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



గ్రామాల్లో, పట్టణాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరిగి పోతున్నాయి. బజారులో నడవాలంటే చిన్న పిల్లలకు, పెద్దలకు భయంగా మారింది. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడురు మండలం కోటమర్తి గ్రామంలో బయటికి బజారుకు వెళ్లి వస్తున్న చిత్తలూరి పూలమ్మ అనే పూలమ్మ అనే మహిళపై 10 వీది కుక్కలు ఒకేసారి దాడి చేసి తీవ్రంగా గాయ పడిచాయి. రక్తపు మడుగులో ఉన్న పూలమ్మ అనే వృద్ధురాలని ప్రథమ, చికిత్స ఒ ప్రైవేటు దవాఖానకు తరలించినట్టుగా సమాచారం. వీధి కుక్కల బెడద నుంచి తప్పించాలని, వీధి కుక్కలను నివారించాలని, ప్రభుత్వానికి పలుమార్లు నివేదించిన పట్టించుకోవడం లేదని ప్రాణాలను గుప్పిట్లో బతికే సరిస్థితి నెలకొన్నదని పలువురుఆవేదన వ్యక్తం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం నిరసన

**వలిగొండ ప్రభాతవార్త :**

కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు, మతోన్మాద విధానాలను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వలిగొండ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం తహసిల్దార్ గణేష నాయక్కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను మతోన్మాద రాజకీయాలకు మానుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయంగం ద్వారా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్రలకు బిజెపి పాల్పడుతుందన్నారు. గవర్నర్ల వ్యవస్థను ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. బీబీ నగర్లో ఏర్పాటు చేసిన ఎయిమ్స్ పూర్తి



చేయడం కోసం నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిందని అన్నారు. అదే విధంగా జిల్లా ప్రజలు అనేక అనారోగ్యాలు గురిచేస్తున్న మూసి కాలుష్యం నుండి కాపాడేందుకు ప్రక్షాళనకు నిధులు కేటాయించకుండా ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం ఉపాధి కూలీలను ఆ పథకం ఉండి దూరం చేయడమేనని అన్నారు. బిజెపి ప్రభుత్వ దేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మంది కోటీశ్వరులు శతకోటీశ్వర్లుగా మారారని కార్పొరేట్ పెట్టుబడుదారులకు దేశంలో సంపదను అప్పజెప్పే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచిన నిత్యవసర వస్తువులు ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, రైతుల మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలని లేని పక్షంలో బిజెపి ప్రభుత్వం ప్రజల యొక్క ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కల్కూరి రామచందర్, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, పార్టీ పట్ట కార్యదర్శి గర్దాసు నరసింహ, తుర్కపల్లి ఉపసర్పంచ్ వెల్మకన్నె బాలరాజు, నాయకులు దొడ్డి బిక్షపతి, దండెం నర్సిరెడ్డి, ప్రజా సంఘాల మండల నాయకులు వేముల నాగరాజు, రుద్రపల్లి రామలింగం, వేగురి నగేష్, గాజుల వెంకటేశం, వేముల జ్యోతిబసు, కొమ్మిడి రఘునాథ్రెడ్డి, వేముల విష్ణు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తత పేరుతో గ్రామస్తులను మోసం చేస్తున్న కేసీఆర్

### బిజెపి రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

వాసాలమర్రి దత్తతపేరుతో గ్రామస్తులను కేసీఆర్ మోసం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు, ఆలేరు మార్కెట కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రజాగోష బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ వాసాలమర్రి గామాన్ని బంగారు వాసాలమర్రిగా తీర్చి దిద్దుతానని ఐదు కోట్లు ఖర్చు పెట్టి మీటింగులు నిర్వహించి దత్తత పేరుతో గ్రామానికి చేసింది ఏం లేదని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో



ఇచ్చిన హామీల్లో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇంటికో ఉద్యోగం, రైతు రుణమాఫీ లాంటి అనేక హామీల అమలులో ప్రభుత్వం విఫలమై ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగిస్తూ బంగారు తెలంగాణ బదులు బంగారం కుటుంబంగా మార్చుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. యువకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుని వలె పనిచేసి వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొంకని రాజు గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి గోనె కృష్ణ, బూత్ అధ్యక్షులు దుడుక బాబు, గొర్ల రామచంద్రం, కొనే రాజు, కొండ నరేష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీను, నాయకులు పలుగుల రాజు, నీలం నరేష్, దేశెట్టి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి -సీపీయం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టి అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక అంశాలను బలహీనపరిచే కుట్ర చేస్తూ లౌకిక ప్రజా సామ్య శక్తులపై దాడిని కొనసాగిస్తుందని, పూర్తిగా వ్యక్తిగతపరమైన మతాన్ని రాజకీయాల్లోకి లాగి దమన కాండను సృష్టిస్తుందని మరొకపక్క అన్ని మతాలను సమానంగా గౌరవించి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఈ




తొమ్మిది ఏళ్ల పాలనలో ప్రజల జీవ ప్రమాణాలు కొనుగోలు శక్తిని దెబ్బతీసే ప్రభుత్వ రంగాలన్నీ చిన్నాభిన్నం చేసుకుంటూ ప్రైవేటీ కరణకు పెద్దపీట వేసి పెట్టుబడిదారులకు బొజ్జలు నింపే కార్యక్రమాన్ని చేపట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరొక పక్కా మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలు రక్తాన్ని జలగ లాగా పీలుస్తుందని ఇదేమిటి అని ప్రశ్నిస్తే దాడులకు దిగబడుతుందని ఇలాంటి వాతావరణం దేశానికి ప్రమాదకరమని ఇకనైనా వీటిని మానుకోవాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య, సిలవర్ పెంటయ్య, కోట నాగరాజు రైతు సంఘం నాయకులు కసర బోయిన గోపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నప్పటికి నిత్యం జరిగే సైబర్ నేరాలపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్సై జి.మధు తెలిపారు. గురువారం మండలంలోని పల్లెర్ల ఉన్నత పాఠశాల కొర్తికల్ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ విద్యాలయంలో కళాబృందం వారు ప్రదర్శనలు ఇచ్చినట్లు వారు తెలిపారు.



# భూ సమస్యలు పరిష్కరించాలి

**-బీసీ నేత జూకంటి ప్రవీణ్‌కుమార్**

రాజాపేట ప్రభాతవార్త:



పెండింగ్‌లో ఉన్న భూసమస్యల వల్ల సన్నకారు, చిన్న కారు రైతులు కోర్టుల చుట్టూ, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నందు భూ సమస్యల పరిష్కారానికి జిల్లాలకు ఒక శాశ్వత రెవెన్యూ ట్రిబ్యునలన ఏర్పాటు చేసి సన్నకారు, చిన్నకారు రైతులను ఆదుకోవాలని కోరుతూ బీసీ సంక్షేమ సంగం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్, నేతృత్వంలో గురువారం తహసీల్దారన కార్యాయలంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ వాయవ్వంగా సాదా బైనమా ప్రకారం కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల మంది రైతుల దరఖాస్తులు ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. భూ హక్కులకు భరోసా నిచ్చే టైటిల్ గ్యారెంటీ వ్యవస్థను తీసుకురావాలని అదేవిధంగా రెవెన్యూ కార్యాలయాల్లో శిధిలమై పోతున్నటువంటి భూ రికారు డలను స్కానింగ్ చేసి భద్రపరచాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఆధునిక సంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేపట బోయే భూ సర్వే కోసం పూర్తిస్థాయి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ ఫెడరేషనన జిల్లా మహాసభను విజయవంతం చేయండి

**-ఐఎఫ్‌టీయు** రాజాపేట ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభను యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో ఫిబ్రవరి 26న నిర్వహిస్తున్నామని, అన్ని రంగాలలో పని చేస్తున్న హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ రాజా పేట మండలం కొండ్రేడోని చెరువు, పాముకుంట గ్రామాలలో హమాలీ కార్మికులు మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పై రెండు గ్రామాల హమాలీ యూనియన్ అధ్యక్షులు నాయిని, మైసయ్య, ఉపాధ్యక్షులు కరెబాలయ్యలు మాట్లాడుతూ.. జిల్లాలో హమాలీలను ఐక్యం చేస్తూ హమాలీ కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా హమాలీలకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డ్ ఏర్పాటు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, గుర్తింపు కార్డులు, 57 సంవత్సరాలకు ఫించన తదితర సమస్యల పరిష్కారం కోసం ఐఎఫ్‌టీయు పోరాడుతుంది అన్నారు. జిల్లాలో పలు రంగాలలో పనిచేస్తున్న హమాలీ



కార్మికులు మల్లాపురంకు పెద్ద సంఖ్యలో చేరుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధ్, తోకల నర్సింహులు, పొన్నబోయిన జహంగీర్, గడ్డం కుమార్, గుర్రం చిన్న కనకయ్య, చెక్కల బాలయ్య, గొడుగు నాగయ్య, కరెగెనేష్, కరెమధు, బచ్చల రాజు, పిట్టల పాండు, ఉఫంతల చంద్రయ్య, పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన

మేళ్ళచెరువు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో గురువారం శివపార్వతుల నాట్యకళామండలి, ముద్రిమేకల శంకరయ్య, జనిగ వెంకటేశ్వర్లు సారధ్యంలో సత్యహరిశ్చంద్ర పౌరాణికనాటక ప్రదర్శన కార్యక్రమం, శ్రీలక్ష్మీతిరుపతమ్మ అద్భుతం, వివాహ ఘట్టం ప్రదర్శన అత్యంత వైభవంగా కన్నులపండువగా సాగింది. ఇందులో విశ్వామిత్ర బండారు కృష్ణయ్య, సత్యహరిశ్చంద్ర వేట సీను కందుకూరి వెంకయ్య, అడవి శ్రీను ముద్రిమేకల శంకరయ్య, కాటిసీను శ్రీనివాసరెడ్డి, 1వ నక్షత్ర వీరరెడ్డి మోహన్‌రెడ్డి, సత్యకీర్తి మామిడి కొండలు, లోహితుడు ముద్రిమేకల కావ్యశ్రీ, చంద్రమతి గజలక్ష్మి, మాతంగి కలహకంటి సాంబశ్రీ, శివుడు మామిడి కొండలు, చింతామణి లవ్‌సీను రాంబాబు, గజలక్ష్మి పాత్రలను వేలాదిమంది భక్తులు హర్షద్వానాలతో మెచ్చుకొని అభినందించారు. ఈ నాటక ప్రదర్శన కార్యక్రమంలో పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి, వర్రా వెంకటరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, సురేష్‌యాదవ్, కొంకపాక వెంకటేశ్వర్‌శర్మ, బోగాల బాలవెంకటరెడ్డి, బూక్యా మూన్యానాయక్, సూర్యనారాయణతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, కళాకారులు, కళాపోషకులు, కళాభిమానులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటి పన్ను కట్టని వారి నల్లా కనెక్షన్ తొలగింపు

తిరుమలగిరి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీలో ఇంటి పన్ను కట్టనివారి నల్లాను మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు తొలగిస్తున్నామని సీనియర్ అసిస్టెంట్ కదీర్ తెలిపారు. మున్సిపాలిటీలో ఇంటి పన్ను కట్టని వారి నల్లాలు తొలగిస్తూ రెండుసార్లు నోటీస్ అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ పరుశురాములు, ఉమేష్, సోమల్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోరా హోరీగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ఆవరణలో గురువారం ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఫైనల్ కబడ్డీ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. సెంట్రల్ రైల్వేటీంకు ప్రథమ బహుమతి రూ.లక్ష దక్కించుకున్నారు. ద్వితీయ బహుమతి రూ.60వేలను ప్రకాశం జిల్లా టీం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు, భారీ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## నట్టల మందు పంపిణీ

తిరుమలగిరి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీపరిధిలోని నందాపురం, లాలిపురం గ్రామాలలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల నివారణ మందులను డాక్టర్ రజిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నట్టల నివారణ మందు ఉచితంగా పంపిణీ చేస్తుందని, గొర్రెల, మేకల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, గొర్రెల, మేకలపెంపకందారులు తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పోగొట్టుకున్న బంగారు గొలుసు అప్పగించిన హోంగార్డులు

యాదగిరి ప్రభాతవార్త:



బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ స్వామి వారి దర్శనం కోసం గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా కోయిలగూడెం మండలం మంగపదేవపల్లి గ్రామానికి చెందిన గోపాలకృష్ణ అంజిబాబు సుజాత కుటుంబ సభ్యులు దర్శనంకు వెళ్లే సమయంలో ధర్మదర్శనం క్యూలైన్ సెల్‌ఫోన్ చెకింగ్ వదద పోగొట్టుకున్న 12 గ్రాముల బంగారు గోలుసును ఆ సమయంలో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డులు రవి, సావిత్రిలు తీసుకుని దేవస్థానం ఏఈఓ రఘు, జమీందారు వెంకటేష్‌ల చేతుల మీదుగా పోగొట్టుకున్న వారికి అందజేశారు. ఈ విషయంపై ఈఓ గీత, చైర్మన్ నరసింహామూర్తి, ఇతర అధికారులు భక్తులు, జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేసి హోంగార్డులు రవి, సావిత్రిలను ప్రత్యేకంగా అభినందించారు.

## మొదలైన అలంకార ఉత్సవాలు

**-మస్త్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీలక్ష్మీనరసింహుడు**

**-రాత్రి శేషవాన సేవలో ఊరేగి యాదగిరీషుడు**

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహుడు గురువారం ఉదయం మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం పారాయణాలు నిత్యపూజలు జరిగిన అనంతరం ఆలయ ప్రధానార్చకులు నల్లన్ తీగలు, లక్ష్మీనరసింహాచార్యులు ఇతర అర్చక బృందం పారాయనీకులు మత్స్య వతార సేవను ఊరేగించారు. తిరువీధులలో స్వామి వారి దర్శనం చేసుకుని భక్తులకు తరించారు. అనంతరం పడమటి గోపురం వద్ద మండపంలో అధిష్టించిన అనంతరం అలంకార సేవ విశిష్టతను ప్రధా అర్చకులు వివరించారు. రాత్రి శేష వాహన సేవలో శ్రీ స్వామి వారిఇ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఈవో గీత, చైర్మన్ నరసింహమూర్తి, డీఈఓ దోరభల భాస్కర శర్మ ఇతర ఆలయ అధికారులు అర్చకులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల ఉయ్యాల సేవ ఉత్సవం

మేళ్ళచెరువు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయప్రాంగణంలో గురువారం మహా శివరాత్రి బ్రహ్మోత్సవ ముగింపు కార్యక్రమాలలో భాగంగా శివపార్వతుల ఉయ్యాలసేవ ఉత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో గ్రామప్రజలంతా పాల్గొన్నారు.



# వీధికుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత

### -ఆర్థికంగా నష్టపోయిన గొర్రెల కాపరులను ప్రభుత్వమే ఆదుకోవాలి

### -గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి రాజు

*గుండాల, ప్రభాతవార్త :*



వీధి కుక్కల దాడిలో గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన గొర్రె కాపర్లు బండారు స్వామి, బొంగు నరసింహ్ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన గుండాల మండలం అనంతారం గ్రామంలో గొర్రె కాపర్లు బంగారు స్వామి, బొంగు నరసింహ్ గొర్రెల మందలో వీధి కుక్కలు దాడి చేసి ఐదు కొర్రెలను, 8 పిల్లలను కొరికి పంచేశాయని, మరో 8 గొర్రెలను గాయపరిచాయన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు బాధిత కుటుంబాలను పరామర్శించి మాట్లాడుతూ .. గొర్రెల మేకల పెంపకం దారులు పోరాడి సాధించుకున్న ఉచిత జీవాల భీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునఃరుద్దరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఉన్న హోటళ్ళు, చికెన్ సెంటర్‌లు, ఫంక్షన్ హాల్ నిర్వహకులు, ఇతర వ్యాపారులు మిగిలిపోయిన వ్యర్థాలను రోడ్ల పక్కన, వాగులు, చెరువులు, కుంటల్లో పారవేయడం వల్ల వీధి కుక్కలకు ఆహారంగా మారి గణనీయంగా పెరిగి పోతున్నాయని తెలిపారు. జీవాలు, పశువులతో పాటు మనుషులపై కూడా వీధి కుక్కలు చంపి వేస్తున్నాయని ఆవేదన వెలుబుచ్చారు. ఎన్నికల సభలు, సమావేశాలు, బహిరంగ సభలలో రాజకీయ ప్రయోజనాల కోసం గొంగడి భుజాన ధరించి గొర్రె పిల్లను చంకన ఎత్తుకుని ఉపన్యాసాలు చేసే పాలక వర్గాలు గొల్ల కురుమలను ఎన్నికల కోటు బ్యాంకుగా వినియోగించు కుంటున్నాయి తప్ప ఆచరణలో జీవాల మేత నీళ్ళు, ఉచిత వైద్యం, భీమా, ఎక్స్‌గ్రేషియా, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయడంలో మీన మేషాలు లెక్కిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఉచిత గొర్రెల భీమా పథకం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. గొర్రెల మందలపై వీధి కుక్కలు దాడి చేశాయని తెలియగానే సంఘటన స్థలం వద్దకు చేరుకుని గాయపడిన జీవాలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ యాకుబ్, గోపాల్‌మిత్ర బృందానికి జీఎంపీఎస్ జిల్లా కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ అధ్యక్షులు బొంగు రాములు, ఎట్టబోయిన స్వామి, బొంగు పుల్లయ్య, నర్సింహ్, బండారు స్వామి, బట్టు మధు, బంగారు ఉమేష్, బొంగు రమేష్, యాదగిరి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన

### -సీపీయం ఆధ్వర్యంలో తహసిల్దార్ వినతి

*మోత్కూరు, ప్రభాతవార్త :*



కేంద్రంలోని బిజేపీ ప్రభత్వుం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, ఉద్యోగ, విద్యార్థి, రైతు, వ్యవసాయ కార్మికుల, వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా పార్టీ పిలుపు మేరకు సీపీయం పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ . కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం అదికారంలోకి రాగానే ప్రజల మీద పన్నుల భారాన్ని మోపుతూ, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, వ్యవసాయ చట్టాలు అమలు, కార్మిక చట్టాల సవరణ, అనేక రకాలుగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేకం ప్రభుత్వంగా మారిందన్నారు. అధికంగా ధరలను రోజురోజుకూ పెంచుతూ ప్రజలపై పెనుభారాన్ని మోతుపుందని, సమానత్వంతో ఉన్న భారతదేశాన్ని మతోన్మాద భావజాలం వైపు మార్చేలా కుట్ర చేస్తుందని, ప్రశ్నించిన మీడియా, పత్రికలపై దాడులు పెరిగిపోతున్నాయని, దీనిని మేధావులు, విద్యావేత్తలు, కార్మికులు, విద్యార్థులు, యువజనులు వ్యతిరేకంగా కేంద్రంలో ఉన్న బిజేపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య, కందుకూరి నర్సింహ్, కొంపల్లి గంగయ్య, తాటి కర్ణాకర్, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

*బొమ్మలరామారం, ప్రభాతవార్త :*




జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ధీరావత్ రాజన్‌నాయక్‌పై చర్యలు తీసుకోవాలని మండల జర్నలిస్టులు తహసిల్దార్ పద్మ సుందరి, ఎస్సై వెంకన్నకు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ .. మండలంలోని లక్ష్మీతండ గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం రాత్రి ధీరావత్ భిక్షపతి నాయక్ ఇటుక బట్టీలో విద్యుత్ షాక్‌తో ఒడిస్సాకు చెందిన టను సబర్ మృతి ఎందిడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్సై పోస్టుమార్టం నిమిత్తం బోనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనను తెలుసుకుని పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు బుధవారం ఏరియా ఆసుపత్రికి చేరుకొని లక్ష్మీతండాకు చెందిన ఇటుక బట్టీల యజమాని ధీరావత్ రాజన్‌నాయక్ జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, సమాచారాన్ని తెలుసుకోకుండా పత్రిక స్వేచ్ఛను, మీడియా హక్కును మీడియా ప్రతినిధులను అడ్డుకున్న రాజన్‌నాయక్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్, ఎస్సైలకు వినతిపత్రం అందజేసినట్లు మండల జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు జూపల్లి బాలకృష్ణ, ఎలబోయిన శ్రీహరితో పాటు సీనియర్ జర్నలిస్టులు పోలగాని కరుణాకర్‌గౌడ్, ఎడ్జర్ల భూపాల్, ఈటబోయిన బాలకృష్ణ, గుదే బాలరాజ్, నిమ్మ వెంకట నర్సింహారెడ్డి, ఇప్పలపల్లి నరేందర్‌తో పాటు ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య, సీపీయం మండల కార్యదర్శి రేకల శ్రీశైలం, పున్నమ్మ, లక్ష్మయ్య, యాదయ్యలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### -భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని మరిపడి గ్రామంలో ఇటీవల చనిపోయిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రగిరి రాజు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, పిసిసి సభ్యులు ఆండెం సంజీవరెడ్డి, స్థానిక సర్పంచ్ దుంపల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈసరపు యాదగిరిగౌడ్, పిఎసీఎస్ చైర్మన్ లింగాల బిక్షం, వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, మాజీ ఎంపీపీ నునేముంతల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి, ఎస్సిసెల్ అధ్యక్షులు కుమ్మరకుంట్ల రాజారత్నం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నగాని నారాయణ గౌడ్, నాయకులు వెల్లంకి సోమిరెడ్డి, తుమ్మ డెన్నిస్‌రెడ్డి, పొడిశెట్టి వెంకన్న, ఏలూరి రాంరెడ్డి, కానుగు బాలరాజు గౌడ్, కోర్న నరేష్, ఏలూరి కృష్ణా, పాలడుగు చిన్న ఐలయ్య, గూడెం కుమార్, బూడిద ఉప్పలయ్య, గోల్కొండ కృష్ణయ్య, సువర్ణ, కొండబోయిన నరసింహ్, అనంతుల రాంమూర్తి, అనంతుల సోమయ్య, సింగారం రాజశేఖర్, అనంతల ఉమేష్, ఉడుత శీను, ఉడుత యాదగిరి, వనం యాదగిరి, రాజుల మల్లయ్య, బొడ్డు ఆంజనేయులు, కారుపోతుల లింగుస్వామి, ఆకుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే ఎదురుదాడులా ..?

*మోత్కూరు, ప్రభాతవార్త :*



అవినీతి అక్రమాలపై ప్రశ్నించిన తోట పవన్‌పై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడానికి నిరసనగా మోత్కూరు మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను చౌరస్తా వద్ద దగ్ధం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మోత్కూరు పట్టన కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామ చంద్రగౌడ్ మాట్లాడుతూ .. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రశ్నించే గొంతును తొక్కి పెడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యంలో మంచి సాంప్రదాయం కాదని, రానున్న రోజుల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. దాడులకు కారణమైన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మలారెడ్డి, కార్పోతుల శ్రీనివాస్, డాక్టర్ అంజయ్య, నిమ్మల శ్రీను, ఎండీ. సమీదర్, అన్యపు నరసంహ్, బందెల రవి, కోట శ్రీనివాస్, పరుగుల యాదగిరి, గొలుసుల సోమయ్య, పల్లె భిక్షం, మల్లయ్య, తాళ్ళపల్లి స్వామి, కూరెళ్ళ యాదగిరి, కారుపోతుల యాకయ్య, ఎడ్ల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

అడ్డగూడూరు మండలంలోని చిర్రగూడూరు గ్రామంలో గురువారం సిసిరోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కమ్మంపాటి పరమేష్ గౌడ్, ఎంపిపి దర్శనాల అంజయ్య, జడ్పిటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, పీఏసీఎస్ చైర్మన పొన్నాల వెంకటేశ్వర్లు, అడ్డగూడూరు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి తదితరులు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముద్దరబోయిన సోమయ్య, శ్రీరాముల కనకయ్య, చిత్తలూరి అశోక్, కమ్మంపాటి మల్లయ్య, కూటికంటి రమేష్, కమ్మంపాటి కృష్ణ, కమ్మంపాటి సోమన్న, దర్శనాల ఎల్లయ్య, దర్శనాల అంజయ్య, శ్రీరాముల నారాయ, అరిగే రాజు, పులిమామిడి అంజయ్య, శ్రీరాముల యాదగిరి, తండా ఎల్లయ్య, జానీ, బాలరాజు, ఆంతోని, శ్రీరాముల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, పశు వైధ్యాధికారి డాక్టర జనార్ధన్, పశు వైద్య సిబ్బంది శేఖర్, గొర్ల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల పునర్నిర్మాణం శుభపరిణామం



బొక్క భూపాల్ రెడ్డి భాగ్యమ్మ, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజి సర్పంచ్ అచ్చాలు , సట్టు సత్తయ్య, కొండల్ రెడ్డి, పెద్దగొల్ల సారి గొల్ల, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

గ్రామాలు సుభిక్షంగా ఉండాలంటే గ్రామ దేవతలకు పూర్వవైభవం తీసుకురావాలని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఇటీవలి మండల కేంద్రంలో చేపట్టిన ఐదు గ్రామ దేవతల ఆలయాల పునర్నిర్మాణంలో భాగంగా గురువారం మారెమ్మ ముత్యాలమ్మ గుళ్ళకు శంకుని ప్రతిష్ఠాపించి భూమి పూజా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో ఉన్న పురాతన గుళ్ళను తొలగించి తొలగించి నూతన ఆలయాల నిర్మాణం పనులు చేపట్టడం అందుకు దాతలు ముందుకు రావడం శుభపరినామమని పేర్కొన్నారు.గ్రామస్థులు కలిసికట్టుగా ఆలయ నిర్మాణ పనులను చేపట్టడం హర్షనాయమని , తన వంతుగా పూర్తి సహకారం అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండి గ్రామాభివృద్ధికి సహకరించాలని అన్నారు.కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు,ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి,

## అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లో చేరికలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పధకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.గురువారం నియోజకవర్గంలోని కట్టంగూరు మండలంలోని మల్లారం గ్రామం నుండి 100 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఆయన సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారికి ఆయన గులాబి కండువాలను కప్పి ఆహ్వానించారు చిరుమర్తి లింగయ్య.మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.పార్టీలో చేరిన వారిలో పెద్ది బాల నర్సింహ్మ గౌడ్, ఐతగోని రాములు గౌడ్, ఉప సర్పంచ్ గాదగోని సుజాత, చౌగోని లింగయ్య, పెద్ది భిక్షం, గోగు సైదులు, అంతటి రమేశ్, గుండు



అంజయ్య, కానుగు జానయ్య, అంతటి సతీష్, చిత్తలూరి లక్ష్మి, కానుగు చంద్రమ్మ, ఆకుల కృష్ణ, గాదగోజు శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు సన్మానం

ఆలేరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



ఐవిఎఫ్ రాష్ట్ర అద్యక్షులు, తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాను, ఐవిఎఫ్ జనగామ జిల్లా అద్యక్షులు బిజ్జల నవీన్, కొల్పుర్ నరేష్‌ను గురువారం ఆలేరు స్థానిక బస్టాండ్ ఆవరణంలో ఉప్పల యువసేన రాష్ట్ర నాయకుడు సారాబు సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వైశ్య ప్రముఖులు సముద్రాల కుమార్, పసునూరి వీరేశం, అయితే వెంకటేష్, సముద్రాల కల్పన కొల్లేటి భూషణం, సముద్రాల బిక్షపతి, తోట శివ కస్తూరి వెంకటేష్, సముద్రాల శ్రీదర్, సముద్రాల వేణు, పద్మ, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించాలి: చైర్మన్

ఆలేరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:




విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రమేళా సత్పతి ప్రవేశపెట్టిన స్నేహిత పేస్ 2 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, వెంకటేస్, ఏఓ పద్మజ, ఉమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

గ్రామాల్లోని పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా ఉచిత ఆంగ్ల విద్యను అందిస్తున్నామని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా విద్యనందిస్తున్న నలుగురు వాలంటీర్లు, ఆయాలకు వేతన సాయం రూ. 2.60 లక్షలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు ఆంగ్ల విద్యను అందించడంతో పాటు అదనపు తరగతి గదులు, మంచి నీటి సౌకర్యం, విద్యుత్, మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, డైనింగ్ హాల్, ప్రహరీ గోడలు, డిజిటల్ క్లాస్ తరగతుల ఏర్పాటు కోసం ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. స్వరాష్ట్రంలో కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి,



ప్రధానోపాధ్యాయురాలు జానకి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఎస్ఎంసి చైర్మన్ మేడి వీరస్వామి, గ్రామ జెఎసి చైర్మన్ డాక్టర్ రాచమల్ల శా ్యం సుందర్, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు వేయించాలి

శాలిగౌరారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయించాలని తిర్మలరాయినిగూడెం గ్రామ సర్పంచ్ గౌర వీరయ్య అనా ్నరు. గురువారం మండలంలోని గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాల సంరక్షణ కోసం విధిగా మందులు వేయించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 4 వేల గొర్రెలు, మేకలకు నట్టల నివారణ బందులు పంపిణీ చేసినట్లు మండల పశు వైద్యాధికారి శరణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్ము నర్సింహా, జోగు శ్రీనివాస్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని ఉచిత వైద ్య శిబిరాన్ని నిర్వహించారు. ి సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్ఐవి పరీక్షలు చేయించుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. హెచ్ఐవి పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలను ఈ సందర్భంగా వైద్యులు అవగాహన కల్పించారు. వైద్యులు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్‌ఓసీ చెక్కు అందజేత

ఆలేరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామానికి చెందిన పాస్టర్ నమీండ్ల సునీల్ కుమార్ తండ్రి మోగిలి పంజగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెరుగైన వైద్య ఖర్చుల కోసం 1 లక్ష 50 వేలు ఎల్‌సీని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హైదరాబాద్ తన నివాసంలో గురువారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ఎంపీటీసీ జూకంటి అనురాధ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు నమోదు సక్రమంగా ఉండాలి

### జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

*మోతె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*

అంగన్వాడీ కార్యకర్తలు రికార్డు నమోదులు సక్రమంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బల్లుతండ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి, జిల్లా అంగన్వాడి అధికారులు, ఉపాది హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. బాలింతలకు, అంగన్వాడి పిల్లలకు ప్రతినెల పౌష్టికాహారం అందించి వారి బరువును నమోదు చేయాలని ఆయన సూచించారు. అంగన్వాడీ సిబ్బంది రికార్డులను పరిశీలించి రికార్డ్ నమోదులో వ్యత్యాసాలు ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెల రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని, లేనట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉపాధి హామీ సిబ్బంది రికార్డులను



పరిశీలించి సక్రమంగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఓ హరిసింగ్ నాయక్, అంగన్వాడీ పిడి పద్మజ్యోతి, సీడీపీఓ శ్రీవాని, ఏసీడీపీఓ గీత తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయ నిర్మాణానికి భారీ విరాళం


*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ దుర్గా మహేశ్వర, శ్రీ శివాలయానికి భారీగా రూ.1 లక్ష 50 వేలు విరాళాన్ని మునగాల మండలం రామచంద్ర పురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమపంగు సైదులు దర్మపత్ని సుద దంపతుల కుమార్తెలు ఐశ్వర్య, అఖిలలు వారి తల్లిదండ్రులు సోమపంగు లక్ష్మీ వెంకయ్య జ్ఞాపకార్థం సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సోమపంగు సైదులు సుధా దేవాలయ నిర్మాణానికి బారీ విరాళంగా అందించడం అభినందనీయమని అన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు వారి కుటుంబానికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, ఎరకలి సైదులు, దేవాలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



పార్టీని నమ్ముకుని ఉన్న వారికి కేసీఆర్ ఎల్లప్పుడు అండగా ఉంటారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. ఇటీవలి చిట్యాల మండలం పేరేపల్లికి చెందిన కొలను కృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా బిఆర్ఎస్ సాధారణ సభ్యత్వం కలిగి ఉండడంతో వర్తించిన పార్టీ ప్రమాద భీమాకు సంబంధించి రూ.2 లక్షల చెక్కును గురువారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో కృష్ణ భార్య కొలను సత్తమ్మకు అందజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

*నూతనకల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన గిలకత్తుల ఆయోధ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం గౌడ సంఘం గ్రామ అద్యక్షులు తాడూరి సైదులు గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తండు రేణుక శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ చిత్తలూరి నారాయణగౌడ్, బుచ్చయ్యగౌడ్, శ్రీహరి పరమేశ, వెంకటనారాయణ, నాగరాజు, యాదగిరి, సైదులు, రమేష్, మహేష్, శ్రీనివాస్, లింగయ్య, వెంకన్న, శేఖర్, సంతోష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక నిధిపై సమాఖ్య నాయకులు అవగాహన పెంపొందించుకోవాలి

*తుంగతుర్తి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*

స్థానిక వనరులు, ప్రత్యేక నిధిపై ప్రజా సంఘాలకు అవగాహన తప్పనిసరి అని కాసా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు ప్రేత్యక నిధి సామర్థ్యాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలి స్తానిక



వనరులు ఏ విధంగా సమకూర్చుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల చైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి గొడ్డలి నరసన్న మంగమ్మ, మధుసుదన్, సైదులు, ధనమ్మ, సుజాత, రజిత పాల్గొన్నారు.

## నూతన వరుడిని ఆశీర్వదించిన కుందూరు జైవీర్‌రెడ్డి

*పెద్దవూర, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని పోతునూర్ గ్రామంలో నూతన వరుడిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందురూ జైవీర్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాగార్జునసాగర్ యూత్ అధ్యక్షుడు పగడాల నాగరాజుయాదవ్, రేపాకుల సాయికుమార్, మేడారం నాగరాజు, కమ్మపాటి, రవి, సాయి, ప్రవీణ , కోటేష్, శివ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

*ఆలేరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



ఆలేరు పురపాలక సంఘం 9వార్డు, 12వ వార్డులకు చెందిన దార్ల లింగము దర్ల రుక్కమ్మ, తోట చంద్రయ్య ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సహకారంతో కుటుంబాలకు 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ ఏజాస్, అంగడి ఆంజనేయులు, ఎండీ మఖద్, రాపోలు విక్రమ్, ఎండీ బాబా బోడ మహేష్, జల్లి నాగరాజ్, ఎండీ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి

*తుంగతుర్తి, పిబ్రవరి 23, ప్రభాతవార్త:*



ఏప్రిల్‌లో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత అయ్యేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖక అధికారి అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రతిరోజు విద్యార్థి 4 గంటలకు నిద్రలేచి చదువుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం మండలంలోని వివిధ పాఠశాలల ఇంటర్నల్ మార్క్ పూర్తిచేసుకుని వచ్చిన సీనియర్ ఉపాధ్యాయులను వివిధ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభ ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురవయ్య, యాకయ్య, ఉపాధ్యాయులు కృష్ణవేణి, బాస్కర్, రవీందర్, శ్రీనివాస్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నుల పంపిణీ

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు శ్రీ మేధా జూనియర్ కాలేజ్ సూర్యాపేట ఆద్వర్యంలో పెన్‌పహాడ్‌లో 42 మందికి, అనంతారంలో 13 మందికి, అన్నారంలో 18 మందికి, చీదేళ్లలో 7 గురుకి, గాజుల మల్కాపురంలో 17 మందికి, భక్తాలాపురంలో 7గురు విద్యార్థులకు గురువారం ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ మేదా జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ బిట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్తులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు శ్రీ మేధా కాలేజీ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

*చిట్యాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల వైద్యాధికారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ క్యాంపు నిర్వహించనున్నట్లు ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ క్యాంపులో పరీక్షలు చేయించుకుంటే అన్ని చికిత్సలు ప్రభుత వ్వం చేయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంజయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వేముల

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)

మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు జాల సైదులు యాదవ్ తండ్రి జాల అంజయ్య ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. గురువారం ఆ గ్రామంలోని పలు కార్యక్రమాలకు విచ్చేసిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం విషయం తెలుసుకుని వెంటనే అంజయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రూ. 5 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఎస్ఎంసి చైర్మన్ మేడి వీరస్వామి, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, వట్టిమర్తి గ్రామ జెఏసి చైర్మన్ డాక్టర్ రావమల్ల శ్యాం సుందర్, నాయకులు బట్టు అయిలేష్ యాదమ్ పాల్గొన్నారు.



## గ్రామదేవతల ఆలయాలు గ్రామానికి రక్ష

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)



ప్రతి గ్రామానికి గ్రామదేవతలే రక్ష అని మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం నార్కట్‌పల్లి గ్రామంలో ఇటీవలి చేపట్టిన గ్రామ దేవతల ఆలయాల పునర్నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలోని చెర్వు వద్ద కట్ట మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన వెంట అన్ని విగ్రహాల దాత అద్దంకి కృష్ణమాచారి, శంభయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు సత్తయ్య, జనిగె కనకయ్య, లింగాల రాములు, వేముల నర్సింహ్మా, రమేష్, బోడ శంకర్, జనిగె భిక్షం, శ్రీనివాసాచారి చొల్లేటి, ఆమనగంటి రాములు, గురుస్వామి, గ్రామ పెద్దలు, ఆలయాల నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భయాందోళనకు గురి కావద్దు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)

వీధి కుక్కలు స్వైర విహారం చేసిన హృదయ విధారక ఘటనలు తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది ప్రజల మీద దాడి చేసిన సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. ఈ విషయమై నల్లగొండ మున్సిపాలిటీలో కుక్కలు కరవకుండా జాగ్రత్తలు, వాటి సంరక్షణ మీద సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ రమణాచారి మాట్లాడుతూ ప్రతి కుక్క మీద దాదాపు వెయ్యి రూపాయలు ఖర్చు చేస్తున్నామని, వీధి కుక్కలు కరవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవి పిల్లలు పునరుత్పత్తి కాకుండా స్టెరిలైజేషన్ చేస్తున్నట్లు, రేబిస్ వ్యాధి రాకుండా చాలా వ్యాధి కారక జీవులను కుక్కల శరీరంపై ఉంటాయన్నారు. వాటికి దూరంగా ఉండాలని కోరుతూ జంతు హింస లేనందున కుక్కలను ఎవరూ చంపకూడద్దన్నారు. కుక్కల సంతానోత్పత్తి జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పెంపుడు కుక్కల కోసం అనుమతి తీసుకోవాలన్నారు. వీధి కుక్కలకు కూడా టీకాలు ఇస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 8728 కుక్కలకు ఆపరేషన్లు చేశామని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కుక్కల మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా సూచనలు బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఐఎంఎ అధ్యక్షురాలు డాక్టర్ సుచరితలు మాట్లాడుతూ కుక్క కాటుకు గురైతే మెదడు వాపు వ్యాధి, శ్వాస సంబంధిత వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. మున్సిపల్ కార్మికులు ఎప్పటికప్పుడు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రపంచంలో రేబిస్ వ్యాధిలో 36 శాతం భారతదేశంలోనే చనిపోతున్నారని, వేసవి కాలంలో కుక్కలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నియామకంపై హర్షం

చిట్యాల, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లను శుభ్రపర్చడానికి సిబ్బందిని ఏర్పాటు చేయడంపై పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ, మాధవిలు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కమీషనర్ రామదుర్గారెడ్డిల చొరవతో స్కావెంజర్‌ను నియమించారని తెలిపారు.

## ఉపాధి పనులను వేగవంతం చేయాలి: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)

మండలంలోని 46 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకం అమలుపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ పూర్తి చేసి పనులు కోరిన కూలీలకు వెంటనే పనులను కల్పించాలన్నారు. లేబర్ రిపోర్టును పెంచడంతో పాటు నర్సరీల్లో జరిగే పనులను క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పర్యవేక్షించాలన్నారు. ఉపాధి పథకం అమలులో మండలాన్ని ప్రగతిలో నిలిపేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ పయిడిమర్రి శిరీష, ఇసి కళావతి, టిఎలు రేణుక, రాజేశ్వరి, అండాలు, పురుషోత్తం, జూనియర్ అసిస్టెంట్ పోశయ్య, ఫెరోజ్ తదితరులు



## భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)



మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన డ్రైవర్ ఆరూరి సర్వయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ గ్రామ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు, సహచరులు మేమున్నామని అండగా నిలిచారు. డ్రైవర్లు అందరూ కలిసి సేకరించిన రూ. 53,500 నగదును ఆర్థిక సాయంగా సర్వయ్య భార్యకు గురువారం పలువురు డ్రైవర్లు అందజేశారు.

## అర్హులైన వారందరికి డబల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అందించాలి

### -మిర్యాలగూడ కాంగ్రెస్ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బిఎల్ఆర్

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)

పట్టణంలోని అర్హులైన పేదలందరికి డబల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అందించాలని సామాజికవేత్త, మిర్యాలగూడ కాంగ్రెస్ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు దరఖాస్తుల గడువు పెంచాలని, అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన ధృవపత్రాలను సకాలంలో అందించాలన్నారు. అదే విధంగా అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు అందజేయాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు, కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, జాని, రుణాల్‌రెడ్డి, నాగలక్ష్మి, పందిరి అనిత, రామకృష్ణ, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, యాదగిరిరెడ్డి, రవినాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కనగల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)

మండలంలోని మారేపల్లి గౌరారం గ్రామానికి చెందిన తరి వెంకులు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ బుధవారం రాత్రి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భాదిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు పుల్కరం భిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి గోని ప్రవీణ్‌రావు, గ్రామస్తులు ఉన్నారు. అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజు యాదవ్ తరి వెంకులు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ సర్పంచ్ సులోచన శేఖర్‌రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గోనె శంకర్‌రావు, ఐతరాజు శంకర్, నాగులవంచ శ్రవణ్‌రావు, బీరెల్లి నాగరాజు, సింగం శంకరయ్య, సింగం నాగరాజు, మెండె ఏడుకొండలు, ఐలా శ్యామ్, ఊరె శ్రీను, మెండె రవి, ముచ్చపోతుల రమేష్, బీరెల్లి ఎల్లేష్, తరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మేళ్ళచెరువులో ఎద్దుల పందెములకు భారీ స్టేడియం నిర్మాణం చేయిస్తాం..

మేళ్ళచెరువు ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమాలలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి బుధవారం అర్ధరాత్రి వరకు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.కోటి నిధులతో భారీ స్థాయిలో జాతీయ స్థాయి ఎద్దుల పందెముల స్టేడియం నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు, భక్తులు, క్రీడాకారులు, వ్యవసాయదారులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు లబ్దిపొందిన వారే ప్రసార సారధులు: ఎమ్మెల్యే భగత్

త్రిపురారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మూడున్నర కోట్ల ప్రజల అకాంక్ష మేరకు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఅర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కొరకు అమలు చేస్తున్న వివిధ పథకాల్లో లబ్ధిపొందిన లబ్ధిదారులే రాబోయే ఎన్నికల్లో ప్రసార సారధులుగా పనిచేయాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో తహశీల్దార్ కెసి ప్రమీల అధ్యక్షతన గురువారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెకులను 97 మంది లబ్ధిదారులకు ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్పిటిసి భారతి,ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత వారం రోజుల్లోనే నియోజకవర్గంలో సుమారు రూ.7కోట్ల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెకులను పేదంటి అడపడుచులకు అందజేశామన్నారు. 2014కు ముందు తెలంగాణలో అమలైన పథకాలతో పోల్చుకుంటే తెలంగాణ సాధన తరావ్వత ప్రత్యేక ప్రణాళికతో రాజకీయాలు, ప్రాంతాలు, కుల, మతాలకతీతంగా అభివృద్దిలో అందరిని భాగస్వామ్యం చేశారన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో లబ్ధిదారులకు సమస్యలుంటే నిర్భయంగా తమ దృష్టికి తీసుకరావాలన్నారు. నీళ్లు, నిధులు, నియమాకాల ప్రత్యేక జెండాతో అవిర్భావించిన తెలంగాణ ప్రజలకు అవసరమైన పథకాలను ఎన్నికల ప్రణాళికలతో సంబంధం లేకుండా వారి అవసరాలను గుర్తించి వారికి అందజేసిన ఘనత కెసిఅర్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల పట్ల కేంద్ర ప్రభుత్వం మోకాలడ్డుతున్నప్పటికీ పథకాలపై అసత్య అరోపణలు చేస్తున్నప్పటికీ వాటి అమలు చేయడంతో దేశ స్థూలజాతీయోత్పత్తితో 2014లో తలసరి అదాయం రూ.1.24లక్షలు కాగా 2023లో అధి రూ.2.31లక్షలకు చేరిందనే కేంద్ర ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. అర్థిక వికేంద్రికరణతోనే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగి రాష్ట్రం అర్థికంగా బలపడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పథకాల అమలు అన్ని వర్గాలకు చేరాలంటే కెసిఅర్ ప్రభుత్వాన్ని అశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, బిఅర్ఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు నరేందర్, ఫామోజు వెంకటాచారి,నాయకులు రామచంద్రయ్య,జానయ్య, సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మదూర్ శ్రీనివాస్, కలగాని శ్రావణ్, జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి,ఎంపిటిసి అంబటి రాము, బిఅర్ఎస్‌పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు మాధ ధనలక్ష్మి,ఎఎంసి డైరెకర్లు దైద రవి, తిక్కనబోయిన నాగారాజుయాదవ్, ఖాసీం, అర్ఐలు గుండెబోయిన సైదులుయాదవ్,ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు.



## దళితుల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్

వేములపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

దళితుల పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అని వేములపల్లి మండల భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, గ్రామపంచాయతీ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితుల ఆదాయ అభ్యున్నతే లక్ష్యంగా ప్రవేశపెట్టిన తెలంగాణ దళితబంధు పథకం కింద మంజూరైన నాన్‌ట్రాన్స్‌పోర్ట్ యూనిట్ల పంపిణీ కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హాజరై లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న యూనిట్లకు ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. వేములపల్లి మండల కేంద్రంలో ఉ.8.30కు తెలంగాణ దళితబంధు పథకం కింద మంజూరైన టెంట్‌హౌజ్, కిరాణం, జనరల్ స్టోర్స్, ఎలక్రికల్ షాప్, డైరీఫాం యూనిట్లను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సకాలంలో హాజరు కావాలని కోరారు.




# సంత్ సేవాలాల్ బోధనలు ఆచరణీయం

అడవిదేవులపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

సంత్ సేవాలాల్ బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయం అని మండల ఎంపిపి బాలాజి నాయక్ అన్నారు. గురువారం మండలంలోని జిలకరకుంటతండాలో బంజారా లంబాడీలు సంత్‌సేవాలాల్ 284వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన భోగ్‌బండార్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవాలాల్ బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ అహింసా సిద్దాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని, లంబాడీల అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని అచార సాంప్రదాయాలకు సముచిత స్థానం లభిస్తుందని, లంబాడీ తండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించి ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేఅన్నారు. జిలకకుంట గ్రామ సర్పంచ్ కుర్ర పకీర మాట్లాడుతూ లంబాడి తండాలు ఘర్షణలేని వాతావరణంలో జీవించాలని చెడు ఆలోచనలు అనర్థాలకుమూలం అనివాటిని మంటలలో దహింపజేయడమే భోగ్‌బండార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కుర్ర సేవ్యా, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య, సర్పంచులు కుర్ర పకీర నాయక్, రమవత్ బాలు నాయక్,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను,ఉప సర్పంచ్ కుర్ర హుస్సేన్,కుర్ర బీకు, అంగోతు బిచ్చ నాయక్; అంగోత్ మంగ్లనాయక్; కుర్ర అశోక్, కుర్ర మదు, కుర్ర రవీందర్, మెరవత్ సర్ధార్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## కంటివెలుగు కార్యకమ్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

కంటివెలుగు ప్రకార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి లోని చింతకుంట గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోడు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.కంటి శుక్లాలు ఉన్నవారు కంటి ఆపరేషన్‌కోసం క్యాంపులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఉషారాణి,ఉప సర్పంచ్ ఏకుల సురేష్; డాక్టర్ రసూల్, ఆప్తాలిక్ మహేష్, సూపర్వైజర్ రాణి, ఈవో విక్కి రాథోడ్,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.




## నేడు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణ

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ 284 జయంతి ఉత్సవాలు నేడు పట్టణంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు క్లాక్ టవర్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. గురువారం స్థానికంగా జరుగుతున్న జయంతి ఉత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పెద్దలు, ప్రజలందరూ హాజరు కావాలని కోరు. ఆయన వెంట తహసీల్దార్ ప్రదీప్‌నాయక్, బంజారా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు ఇసుక ట్రాక్టర్ల సీజ్, కేసు నమోదు

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 23:

అనుముల మండలంలోని వివిధ రీచ్‌ల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుముల గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి సైదులు, పిట్టల కొండల్, ప్రభాకర్, యడవల్లి రంజిత్, పులిమామిడి గ్రామానికి చెందిన బొమ్మపాల శ్రీనివాస్‌లు అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించామని వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానాను సన్మానించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 23:



అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) లో మెంబర్‌గా ఎన్నికైన మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ గురువారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జానారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అయన వెంట నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండునాయక్ తదితర నాయకులు ఉన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను వంచిస్తున్నాయిః మాజీ సీఎల్‌పీ నేత జానారెడ్డి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 23:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను వంచిస్తున్నాయని మాజీ సీఎల్‌పీ నేత, ఏఐసీసీ సభ్యులు కుందూరు జానారెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గురువారం అనుముల మండలం మదారిగూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చకపోతే ప్రజలు బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలని మండిపడ్డారు. ఎన్నికల్లో దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ బృతి, రైతు రుణమాఫీ, ఏమైందన్నారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందించింది నేనే అని అధికారం లేకున్నా మీకు అండగా తోడుగా నిలుస్తానని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవన, కాకునూరి నారాయగౌడ్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సపావట్ పాండునాయక్, పోషం శ్రీనివాస్‌గౌడ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రమావత్ నాగేందర్‌నాయక్, రమావత్ సర్ధార్‌నాయక్, గ్రామ అధ్యక్షులు సర్వర్, ఉపాధ్యాక్షులు శంకరయ్యగౌడ్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం పన్నులు వసూలు చేయాలి

*దేవరకొండ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*



దేవరకొండ మున్సిపాలిటీలో 2022-23 సంవత్సరానికి సంబందించి ఆస్తిపన్నులు ,నీటి పన్నులు వందశాతం వసూలు చేయాలని ప్రత్యేక అధికారి,మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీపాద రామేశ్వర్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన పురపాలక సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వివిద అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో వెనుకబడి ఉండరాదని,మున్సిపాలిటీలలో పన్నుల వసూలుపై శ్రద్ద వహించాలని అన్నారు. అనంతరం పట్టణంలో పబ్లిక్ టాయిలెట్లును, కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, మేనేజర్ ప్రశాంతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ జాఫర్అలీ, రెవెన్యూ అధికారులు నరేష్,రమేష్; బిల్ కలెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

### బిఆర్ఎస్ నేత బచ్చుపల్లి గంగాధర్ రావు బిజిఆర్

*నకిరేకల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



గ్రామానికి చెందిన కందికంటి సైదులుకి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనె తపన వున్నపడికి, కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్యా కోచింగ్ ఫీజ్ కట్టలేని స్థితిలో బిజిఆర్ తానే స్వయంగా సంప్రదించగా తక్షణమే కోచింగ్ రూ. 10వేలు చెల్లించిన బిజిఆర్ అనంతరం బిజిఆర్ మాట్లాడుతూ ఉద్యోగం సంపాదించాలనే తపన వుండి, కోచీంగ్ ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్న పేద విద్యార్థులు నన్ను సంప్రదిస్తే తప్పకుండా సహాయం చేస్తానని బిజిఆర్ అన్నారు.

## నకిరేకల్లోని సర్వే నెంబర్ 89 ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ప్రైవేట్ పై చర్యలు తీసుకోలి

*నకిరేకల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



నకిరేకల్ మున్సిపాలిటీలోని సర్వే నెం.89 దండెకుంటలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా గేట్లు వేసిన ప్రైవేట్ శక్తులపై కఠిన చర్యలు తీసుకోకపోతే వారం రోజుల్లో వాటిని తొలగించి నిలువ నీడలేని నివాసాలను ఏర్పాటు చేస్తామని ప్రజా పోరాట సమితి (పిఆర్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్‌స్వామి అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు. ఈరోజు వాసవీ కాలేజ్ ప్రక్కన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం వద్ద ఆందోళన నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా సర్వేయర్ దీనిని ప్రభుత్వ భూమి అని తేల్చి మున్సిపల్ కమీషనర్ చెట్లు నాటిన తరువాత ఏ విధంగా ప్రైవేట్ భూమి అవుతుందో జిల్లా కలెక్టర్ తేల్చాలి. ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమిస్తే అధికార యంత్రాంగం పేదల హక్కులను ఎలా అడ్డుకుంటారో చూస్తామని అన్నారు. ఇందులో నాయకులు నేరేడు లింగయ్యయాదవ్, దుర్గం జలేందర్, మాగి సైదులు, రాకేష్‌గౌడ్, మహేశ్వరం సుధాకర్, చౌగోని సైదులుగౌడ్, పెంటమాళ్ళ రమేష్ ఉన్నారు.

## దర్గా ఉర్సు ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థం బోరుమోటర్ ఏర్పాటు

*చింతపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*



మండలంలోని గోడుకొండ్ల గ్రామంలో హజ్రత్ ఇందేషా మదార్ సాహెబ్ దర్గా షరీఫ్ ప్రధమ ఉర్సు ఉత్సవాల సందర్భంగా భక్తులకు నీటి సౌకర్యం కల్పించారు గ్రామానికి చెందిన ఓ కటుంబ సభ్యులు. గోడుకొండ్ల గ్రామానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు శ్యామల రఘుమరెడ్డి ,శ్యామల శేఖర్‌రెడ్డి, శ్యామల విఠల్‌రెడ్డిలు 50వేల రూపాయలు వెచ్చించి బోర్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. దర్గా సభ్యులు షైక్ షుకూర్,సూర్ జంగయ్య, సూర్ సత్తయ్యలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్ ప్రారంభించారు. మత సామరస్యాలకు అతీతంగా జరిగే ఈ ఉత్సవాలలో మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 25వ తేది నుండి 27వ తేదీవరకు జరిగే ఈ ఉర్సు ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అనినన ఏర్పాట్లు చేశామని , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటి సభ్యులు షుకూర్ తెలిపారు

## మత సామరస్యానికి ప్రతీక హజ్రత్ సులేమాన్ షా వలి

*దేవరకొండ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*



మత సామరస్యానికి ప్రతీక హజ్రత్ సులేమాన్ షా వలి(చిన్నదర్గా) అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని హజ్రత్ సులేమాన్ షావలి ఉర్సు ఉత్సవం సందర్భంగా గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దర్గా ఎంతో ప్రాముఖ్యత కలిగినదని , చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కులమతాలకతీతంగా భక్తి శ్రద్దలతో దర్గాను దర్శించుకుంటున్నారని అన్నారు. దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని రవీంద్రకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,డిఎస్పీ నాగేశ్వర్‌రావు, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్, వెంకటేష్‌గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, సిఐ శ్రీనివాసులు, వాడిత్య దేవేందర్, ఉస్మాన్, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం పన్నులు వసూలు చేయాలి

*దేవరకొండ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*



దేవరకొండ మున్సిపాలిటీలో 2022-23 సంవత్సరానికి సంబందించి ఆస్తిపన్నులు ,నీటి పన్నులు వందశాతం వసూలు చేయాలని ప్రత్యేక అధికారి,మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీపాద రామేశ్వర్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన పురపాలక సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వివిద అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో వెనుకబడి ఉండరాదని,మున్సిపాలిటీలలో పన్నుల వసూలుపై శ్రద్ద వహించాలని అన్నారు. అనంతరం పట్టణంలో పబ్లిక్ టాయిలెట్లును, కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, మేనేజర్ ప్రశాంతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ జాఫర్అలీ, రెవెన్యూ అధికారులు నరేష్,రమేష్; బిల్ కలెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రసన

*మాడ్గులపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రామానికి చెందిన చిట్యాల సైదులు -మమత దంపతుల కుమారుడు చిట్యా వేదాన్స్‌కు అంగన్‌వాడీ టీచర్ కల్పన ఆధ్వర్యంలో అన్న ప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానయ్యగౌడ్, అంగన్‌వాడీ సిబ్బంది నవ్య, అండాలు, శివాని, లక్ష్మి, ముత్తమ్మ, గంగమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవ వదువును ఆశీర్వదించిన సర్పంచ్ లక్ష్మినరేందర్‌రెడ్డి

*మాడ్గులపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామానికి చెంది కోలాడి జానకమ్మ కుమార్తె వివాహం సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ శ్యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి గురవారం నవ వధువు కోలాడి అనితను ఆశ్వీరదించి వివాహ కానుకగా రూ.5016లతో పాటు వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులుయాదవ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఆల్గునూరి ఈదయ్య, కుర్రి సతీష్, మాజీ సర్పంచ్ చింతచర్ల జానయ్యతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నారాయణ రాంరెడ్డి, ఏర్పులు మధుసూదన్, కుర్రి మల్లేష్, గురువయ్య, అర్జున్, మామిడి సైదులు, నాగయ్య, డి.సైదులు, నరసయ్య, దేవయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

## కల్పవల్లి స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన




## జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు

*కొండమల్లేపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*

నెల్లి ఫౌండేషన్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో 2021-22సంవత్సరానికి గాను జెడ్‌పిహెచ్‌ఎస్ కొండమల్లేపల్లి పాఠశాలలో 8,9,10వ తరగతులకు చెందిన12మందివిద్యార్థినిలుఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారాయణ తెలిపారు. 8వ తరగతిలో 4గురు, 9వ తరగతిలో 4గురు, 10వ తరగతిలో 4గురు ఎంపికయ్యారని అన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయుడు డి.సైదానాయక్‌ను ఈ సందర్భంగా హెచ్ఎం అభినందించారు. అనంతరం హెచ్ఎం బాలికలకు చెక్కులను పంపిణి చేసి , ఫౌండేషన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదా వాక్యానాయక్,నర్సింహ, సిహెచ్ శ్రీనివాసులు, లింగారెడ్డి, సూర్య

# బుద్ధవనంను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్



నాగార్జునసాగర్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త): అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ టూరిజం నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనంను గురువారం ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.ద్వారకాతిరుమల్‌రావు సందర్శించారు. బుద్ధవనం చేరుకున్న వీరికి బుద్ధవనం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఆ తరువాత బుద్ధచరిత వనంలోని బుద్ధపాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధచరితవనం, ధ్యానవనం, జాతకపార్కు, స్థూప పార్కులను సందర్శించారు. అనంతరం మహాస్తూపాన్ని సందర్శించి అంతర్భాగంలోని ధ్యాన మందిర నిర్మాణాని న్ని వీక్షించడంలో ఆసక్తి కనబర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనం సందర్శన తనకెంతో చక్కటి అనుభూతిని అందించిందని, కృష్ణానది తీరాన వచ్చని వాతావరణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్ మించిన బుద్ధవనం దేశ, విదేశీ పర్యాటకులను ఆకట్టుకుంటుందని అన్నారు. బౌద్ధ వారసత్వ శిల్ప సంపదను ఇంత గొప్పగా నిర్ మించిన తెలంగాణ ప్రభుత్వా న్ని ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యను ప్రత్యేకంగా అభినందించారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సూచన మేరకు విజయవాడ నుండి నాగార్జునసాగర్ వరకు వారంతరం ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ బస్సు సౌకర్యాన్ని త్వరలోనే కల్పించనున్నట్లుగా తెలిపారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం నిర్మాణ విశేషాలు వివరించారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఈడి బ్రహ్మానందరెడ్డి, డీఎస్పీ జయరాంప్రసాద్,సీఐలు షమీముల్లా, బాలకృష్ణ, విజయపురి సౌత్ ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి, బుద్ధవనం పర్యవేక్షకులు నరసింహారావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంట సేకరణ కోసం నిల్వ ఉంచిన గన్ని బ్యాగ్స్(బస్తాలు) అగ్నిప్రమాదం జరిగి కాలిపోయిన సంఘటనపై దర్యాప్తు జరపాలి:



కేతేపల్లి, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త): కేతేపల్లి మండలంలోని గుడివాడ ఇప్పలగూడెం శివార్లలో గల వ్యవసాయ మార్కెట్ గోదాముల్లో యాసంగి వడ్లు సేకరణ కోసం నిల్వ చేసిన దాదాపు 6లక్షల గన్ని బ్యాగ్స్ (బస్తాలు) అగ్నికి ఆహుతి అయిపోయాయి ఈ సంఘటన ప్రమాదమా లేక ఆకతాయిల పనా కరెంటు కూడా లేని గోదాముల్లో షార్ట్ సర్క్యూట్ ఎలా అవుతుంది. ఈ ప్రమాదానికి కారకులు ఎవరు వెంటనే దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తూ అప్పటి ఎమ్మెల్యే హయాంలో నిర్మించిన ఈ గోదాములకు ప్రహరీ గోడ లేదు. ఏమాత్రం రక్షణ లేకుండానే నిర్మాణం చేసి దాదాపు ఐదుకోట్ల రూపాయలు నష్టాన్ని కలిగించడమే కాకుండా రైతుల యాసంగి పంట కోసం తెప్పించిన బస్తాలు కాలిపోయాయి. ఇంత పెద్ద ప్రమాదం జరిగిన స్థానిక ఎమ్మెల్యే గాని రైతు సమితి సభ్యులు కానీ మార్కెట్ కమిటి చైర్మన్ గాని ఘటనాస్థలికి రాలేదంటే రైతులపై, పాలనపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుంది. ఇప్పటికైన చిరుమర్తి లింగయ్య ఘటన స్థలి పరిశీలించి దర్యాప్తు చేపించి యాసంగి వడ్లు రాక ముందే మళ్ళీ బస్తాలు తెప్పించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్, కేతేపల్లి పిఏసిఎస్ చైర్మన్ బొళ్ల వెంకటరెడ్డి, కేతేపల్లి యంపిపి పెరుమాళ్ళ శేఖర్, కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, మాజి సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, యంపిటిసి గాజుల ప్రభాకర్, సర్పంచ్ దోర్నాల సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ లతీఫ్, దాసరి సైదులు, శ్రీను, రవి, సుధాకర్, గడ్డపాటి సతీష్, నాగరాజు, వంటెపాక నక్షత్, నల్లగొండ సాయి, నల్లగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపాలిటీ కార్యాలయం ముందు భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ధర్నా



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త): యాంకర్‌గేటెడ్ కమ్యూనిటీ పేరు చెప్పి తమతో అధిక ధరలకు ప్లాట్లు, ఇండ్లు కొనుగోలు చేయించిన వ్యక్తి ఇప్పుడు ప్రహరీ గోడలు కూల్చివేస్తామని చెప్పడం అన్యాయమని భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. తమ కాలనీ చుట్టూ ఉన్న గోడలను ఎట్టిపరిస్థితుల్లోనూ కూల్చి వేయవద్దని అన్నారు.వాయిస్ ఓవర్...నల్లగొండ పట్టణ ఎస్ఎల్‌బిసి ప్రాంతంలోని భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం నల్లగొండ మున్సిపల్ కమీషనర్ రమణాచారిని కలిసి తమకు జరిగిన అన్యాయం గురించి వినతి పత్రం సమర్పించి న్యాయం చేయాలని కోరారు. ఈసందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ గేటెడ్ కమ్యూనిటీ పేరుచెప్పి అధిక ధరలకు ఓ వ్యక్తి తమతో ప్లాట్లు, ఇండ్లు కొనుగోలు చేయించాడని దీంతో రక్షణ ఉంటుందనే ఉద్దేశంతో అప్పట్లో తాము భాగ్యనగర్ కాలనీ ప్లాట్లు, ఇండ్లు కొనుగోలు చేశామని చెప్పారు. చేయాలని కోరారు. గేటెడ్ కమ్యూనిటీ పేరుతో తమకు ప్లాట్లు, ఇండ్లు అమ్మిన వ్యక్తి ఇప్పుడు వేరే వెంచర్ యజమానితో కుమ్మక్కై తమ కాలనీ చుట్టూ ఉన్న ప్రహరీ గోడలు కూల్చివేయాలని చెబుతున్నారు. ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకొని మోసం చేసిన బిల్డర్‌పై చర్యలు తీసుకోవడమే కాకుండా తమకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చిలకమర్రి శ్రవణ్‌కుమారాచార్యులు, అధ్యక్షులు చింతల నాగయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు పాతూరు దేవరాజ్, ప్రధాన కార్యదర్శి ఐతగోని నాగరాజు, కోశాధికారి చెన్ను వెంకట్‌రెడ్డి శివకుమార్, కొండయ్య తదితరులు ఉన్నారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు



సూర్యాపేట, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త): రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. మోహన్‌రావు తెలిపారు. బుధవారం సాయంత్రం డిఏఓ, ఏడీఏ, ఏఓ, ఏఈఓ లతో కలెక్టర్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎరువులను అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులు ఇప్పటివరకు వ్యవసాయ రుణాలు పొందనటువంటి వారిని గుర్తించి నివేదిక అందజేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు ఆదేశించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ప్రజాధనం వృధా



కేతేపల్లి, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త): ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదాముల్లో నిల్వ ఉంచిన గన్నీ బ్యాగులు దగ్ధమయ్యాయని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి కొండేటి మల్లయ్య అన్నారు. కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న గోదాంలో దగ్ధమైన గన్నీ బస్తాలను, కేతేపల్లి మండల నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంట అనంతరం రైతుల కోసం నిల్వ ఉంచిన గన్నీ బస్తాలు కాలిపోవడం వెనుక అనుమానాలు ఉన్నాయని అన్నారు. సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డులు లేరని అన్నారు. ఇది ప్రమాద ఘటనా, రాజకీయ కుట్రలకు రైతులను బలిచేస్తున్నారా అని ప్రశ్నించారు. గోదాంలో విద్యుత్ సరఫరానే లేదని, షార్ట్ సర్క్యూట్ ఎలా జరిగిందో చెప్పాలని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు వెంటనే అగ్ని ప్రమాదంపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. గోదాంలో కాలిపోయిన బీరువా... కొండేటి ఆర్థిక సహాయం.... కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన సందుపట్ల పద్మ గోదాం దగ్గరనే కుటుంబంతో నివసిస్తోంది. గోదాం ఎదుటనే ఓ పూరిగుడిసెలో నివసిస్తోంది. ఈ క్రమంలో తమ బీరువాను గోదాంలో పెట్టింది. ఈఅగ్ని ప్రమాదంతో బీరువా పూర్తిగా కాలిపోయింది. అందులో దుస్తులు, విలువైనా కాగితాలు ఉన్నాయి. కొండేటి మల్లయ్య బాధితురాలిని చూసి చలించిపోయి వెంటనే రూ. 2వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి జడ్పిటిసి మాజీ సభ్యుడు జటంగి వెంకట నర్సయ్య, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, గుడివాడ మాజీ సర్పంచ్ షేక్ లతీఫ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ లింగయ్య, జనార్దన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలందర్‌రెడ్డి, బొంబాయి శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రభుత్వం పెద్దపీట

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



గ్రామంలో రూ. 40లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కేతేపల్లి, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామపంచాయితీ రాయపురం గ్రామంలో రూ. 30లక్షలతో సీసీ రోడ్ నిర్మాణానికి పలు అభివృద్ధి పనులకు గురువారం నాడు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అభివృద్ధి సంక్షేమంలో రాజీ పడేదిలేదన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రైతులు సబ్బండ వర్గాల సంక్షేమానికి పారదర్శకంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఘనంగా బ్రహోత్సవాలు



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త): విజయ గణపతి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి అభయాంజనేయ స్వామి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల త్రయాహ్నిక బ్రహోత్సవాలు గురువారం ముగింపు ఉత్సవాలు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రా భిషేకం,సహస్రనామ కుంకుమార్చన, రుద్రహవణం, జయధులు, మహాయజ్ఞ పూర్ణాహుతి, మండప ఉద్వాసన ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వినియోగంతో పాటు సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాదురు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షుడు మారయ్య,లక్ష్మారెడ్డి, కట్లెం అనంతరెడ్డి కరుణ, వంగాల నరేందర్‌రెడ్డి, జెల్లా శ్రీశైలం, సుధాకర్, కరుణ పైళ్ల మధుసూదన్‌రెడ్డి, సురిగి మారయ్య, సుబ్రహ్మణ్య శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## మానసిక సమస్యలపై విద్యార్థులకు అవగాహనః డా.నగేష్

*నాగారం 23 ప్రభాతవార్తః*



నాగారం మండల పరిదిలోని ఫణిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మానసిక సమస్యలపై మండల వైద్యాధికారి నగేష్ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు సలహాలు సూచనలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు చదువును ఇష్టంతో చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పూలమ్మ, ఉపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

*నాగారం 23 ప్రభాత వార్తః*

మండల పరిధిలోని ఫణిగిరి సిఎస్ఐ చర్చిలో భస్మ బుధవారాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రెవరెండ్ రత్నాకర్ మాట్లాడుతూ భస్మ బుధవారం రోజులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామని శ్రమ దినాలకు ముందు క్రీస్తు అనుభవించిన శ్రమలను గుర్తు చేసుకొని ఈలెంట్ ఆచరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లాజర్, ప్రకాష్, అఖిల్, నరేష్, కలమ్మ, వసంత, సరిత, కల్పన, యాదమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయుసీ జాతీయ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన జనగాం ఉపేందర్‌రెడ్డి

*ఆలేరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



ఐఎన్‌టీయుసీ 33వ ప్లీనరీ సమావేశంలో ఐఎన్‌టీయుసీ జాతీయ అద్యక్షులుగా సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఐఎన్ టీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్‌రెడ్డి ప్రకటనలో తెలి పారు. అనంతరం సంజీవరెడ్డికి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. 94 సంవత్సరాలు దాటిన నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ తుది శ్వాస వరకు కార్మికుల పక్షాన పోరాడుతానని పేర్కొన్నారు.

## దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలి

*అనంతగిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకుని మత్స్యకారులను ఆదుకోవాలని కోదాడ పెద్ద చెరువు సంఘం సభ్యులు గాదె మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు సంపదను చేకూర్చుటకు చెరువులో 100 శాతం సబ్సిడీపై చేపలు పోస్తుందని దీనిలో భాగంగా కోదాడ పెద్ద చెరువులో కూడా గత ఏడాది 5 లక్షల పైచిలుకు చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం మాత్రం సభ్యులు చేపలు పట్టుకుని అధిక ధరలకు అమ్ముకోమని చెబుతుందని తెలిపారు. ఈ విషయాన్ని కోదాడ పెద్ద చెరువులో పట్టించుకోకుండా కొంత మంది దళారులను అంటి పెట్టుకుని అధ్యక్షుడు చెరువుకు లీజు కట్టి ఫిషింగ్ ఆర్డర్ తెచ్చుకుని సభ్యులకు తెలియజేయకుండా గత నెల 26న రాజమండ్రి నుండి పల్లెకారులను తీసుకువచ్చి వలలు వేస్తుండగా కొంత మంది సభ్యులు కలిసి వెళ్లి సభ్యులకు తెలియకుండా చేపలు పడుతున్నారేమిటని ప్రశ్నించగా తమపై దాడి చేసి అక్రమ కేసులు బనాయించారన్నారు. 25 టన్నుల దాకా చేపలు పట్టిగంచారని, అధ్యక్షుడు కందరబోయిన వీరస్వామి, దళారులపై జనవరి 30న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాధు చేయగా జిల్లా మత స్యశాఖ అధికారికి ఫార్వర్డ్ చేశారు. నేటి వరకు కూడా సంబంధిత అధికారి దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా చెరువులోని ఓపెన్ టెండర్ ద్వారా అధి క రేటు వచ్చే విధంగా, వీడియో కెమెరాల ద్వారా చేపలను సభ్యులతోనే పట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారి ఆధ్వర్యంలోనే ఇదంతా జరగాలని పలువురు మత్స్యశాఖ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కంటు గోపి, గాలెంకి నాగరాజు, గాదె పెద్ద సైదులు, కంటు ఉపేందర్, తోకల వెంకటేష్, గాదె వేణు, నర్రా గోపి, రెడ్డిబోయిన పవన్ కళ్యాణ్, గాదె రాంబాబు, గాదె గోపి తదితరులు పాల్గొన్నారు.

# యువతను గంజాయి భారి నుండి కాపాడాలి

*తిరుమలగిరి 23 ప్రభాత వార్తః*

తిరుమలగిరి మండలాన్ని గంజాయి రహిత మండలం, మున్సిపాల్టిగా తీర్చిదిద్దాలని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. యువత గంజాయి మత్తుకు బానిసకాకుండా యువన సంఘాలు సామాజిక నాయకులు విద్యావంతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గురువారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష వివిధ కుల సంఘాల నాయకులతో గంజాయి నిర్మూలనపై చర్చ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ గంజాయి మూలంగా యువత చెడు వ్యసనాలకు లోనవుతున్నారని వారి భవిష్యత్ అంధకారంలోకి మారుతుందని ఇందుకు అందరూ సహకరించాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసై వారి జీవితాలను ఛిన్నభిన్నం చేసుకుంటున్నారని మండలంలో గంజాయి నిర్మూలనకు ప్రతి ఒకరూ తమకు సహకరించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో



సామాజికవేత్త అబ్దుల్ గఫూర్, కొత్తగట్టు మల్లయ్య, తునికిపాటి రాంబాబు, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, కందుకూరి సోమన్న, పోరేల్ల లక్ష్మయ్య, పయ్యంల వెంకన్న, గాదరబోయిన లింగయ్య, లింగారెడ్డి, కిష్టునాయక్, షకీల్, రాముగౌడ్, అడ్డబొట్టు చారి, నాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

*నాగారం 23 ప్రభాత వార్తః*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెల మేకల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి సహాయ సంచాలకులు డా.బి.రవిప్రసాద్ అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మూగ జీవాలలో నట్టల వలన పెరుగుదల లోపించి బరువు తగ్గడం ప్రత్యుత్పత్తి సమస్యలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2051 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు వెటర్నరి డాక్టర్ బత్తుల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ మురళి, సిబ్బంది



వై.నాగరాజు, మధుసుదన్, గొర్రెల, మేకల కాపరులు మోదాల రామలింగం, బయ్యం అర్వపల్లి, బెల్లి వీరయ్య, కాసం కిష్టయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎంవి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి కల్లు గీత కార్మికుల సమావేశం నిర్వహించగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 1957లో కామ్రేడ్ దర్మబిక్షం ఆధ్వర్యంలో ఏర్పడి నేటికి 65 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని అన్నారు. అర్హులైన వారికి ఎలాంటి షరతులు లేకుండా సభ్యత్వాలు ఇవ్వాలని, గీత కార్మికులకు బైకులు ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి గీత కార్మికునికి పెన్షన్స్ ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు వెలుగూరు గోవింద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, సీని యర్ నాయకులు అబ్బగాని బిక్షం, జిల్లా నాయకులు ఉయ్యాల నాగేష్, బత్తిని జనార్దన్, కొండ అన్నపూర్ణ జేరిపోతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుని మృతి పట్ల జెడ్పీటీసీ సంతాపం

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ భర్త పుట్ట శ్రీనివాస్(48) గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి పార్టీకి కుటుంబానికి తీరలిలోటని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, పీఏసీఎస్ చైర్మన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మాజీ సర్పంచులు, చిట్టెపు నారాయణరెడ్డి, పొదిల నాగార్జున, నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, కట్ట నాగార్జున, పొంతటి మల్లారెడ్డి, మల్లిరెడ్డి, కృష్ణారెడ్డి, గజ్జెల ధర్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆయుష్మాన్ భవ దరఖాస్తులకు విశేష స్పందన

*సూర్యాపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*

ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్లైన్ దరఖాస్తులకు విశేష స్పందన లభిస్తుందని జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్లైన్ ఉచిత దరఖాస్తు శిబిరం మూడవ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున ప్రజలు ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్లైన్ సుమారుగా 1200 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గురువారంతో 2000 మంది ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవకు దరఖాస్తు చేసుకోనున్నట్లు తెలిపారు. 45వ వార్డులో చేసే ప్రతి సేవా కార్యక్రమం మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ కార్డు ద్వారా కార్మికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకల వెంకట్‌రెడ్డి, సయ్యద్ సలీం, గుడిపూడి వెంకటేశ్వరరావు, సూదిని చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే.

**- మండలంలో 60లక్షల పలు అభివృద్ది పనులకు శంకుస్థాపనలు**

**-పడమటితండాలో హైమాక్స్‌లైట్లలు ప్రారంభం**

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్**

*పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:* గిరిజనుల ఎన్నో ఏండ్ల కల తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.గురువారం నాడు ఆయన మండలంలోని పడమటితండా,పుట్టంగండి గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్బంగా ఆయనకు గిరిజన మహిళలు కోలాటాల నృత్యాలతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని పడమటితండా,పుట్టంగండి గ్రామపంచాయతీలోని పలు ఆవాసాల గ్రామల్లోని రూ.60 లక్ష్యలతో అభివృద్ది పనులకు మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు కింద చేపట్టనున్న పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.అనంతరం పడమటితండా గ్రామంలో ఎమ్మెల్యే గారి నిధుల నుంచి ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను ఆయన ప్రారంభించారు.





ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పావురాలగట్టు లిఫ్టుకు మంజూరుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. మండలంలోని లోతట్టు గ్రామాలలోని రైతులకు సాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కె దక్కిందని అన్నారు, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమా పథకాలు,చేస్తున్న అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను అమలు చేసి దేశంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉందని తెలిపారు. గ్రామాలలో సంక్షేమా పథకాలు ఆసరా పెన్షన్,రైతబీమా, రైతుబంధు,కళ్యాణాలక్ష్మి,షాధీముభారక్,రైతులకు 24 గంటల ఉచిత కరెంటు లాంటి పథకాలతో గ్రామాలలోని ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని తెలిపారు. ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి తోటకూరి పరమేష్,సర్పంచుల బీమా శీలం శేఖర్‌రెడ్డి,బీసిసెల్ మండల అద్యక్షుల బోడ్డుపల్లి మహేందర్,రమావత్ కిసాన్, ఎంపిటీసీ రమావత్ సుజాతహన్మ్మ, నాయకులు అమృనాయక్,కర్ణయ్య,రమావత్ రవి,శ్రీనివాసరెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,జెటావత్ స్వామి, జోహార్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

# సాగు జలాలు అందించడమే లక్ష్యం

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీతామహేందర్‌రెడ్డి**



*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :* ఆలేరు నియోజకవర్గానికి త్వరలో సాగునీరు అందించడమే లక్ష్యమని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం సమీపంలో జరుగుతున్న బున్యాదిగాని కాలువ పనులను ఆమె పరిశీలించారు. ప్రస్తుతం 10 కిలోమీటర్ల వరకు కాలువను సరిచేయడం జరిగిందని, మరో 10 కిలోమీటర్లు పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. బీబీ నగర్ మండలం నుండి మక్త అనంతారం నుండి మోత్కూరు మండలం వరకు బున్యాదిగాని కాలువను నిర్మిస్తున్నారు. బున్యాదిగాని కాలువకు వీరవెల్లి వద్ద కాళేశ్వరం ప్యాకేజీ 16 రెండు కాలువలు సమాతరంగా కలుస్తుండడంతో కాళేశ్వరం నీళ్ళు గున్యాదిగాని కాలువ ద్వారా ప్రవహించనున్నట్లు ఆమె తెలిపారు. వచ్చే వానాకాలం సీజన్ వరకు సాగు జలాలను అందించి రైతుల కళ్ళల్లో సంతోషం చూడాలని అన్నారు. ఆమె వెంట మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు బి.సుచేందర్‌గౌడ్, స్థానిక ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, నాయకులు కోరేభిక్షపతి, దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, యాస ఇంద్రారెడ్డి, దొండ పురుషోత్తం రెడ్డి, బీసు ధనలక్ష్మి, వెంకటేషం, తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధుల వరద

**-ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై విపక్షాలకు మాట్లాడే అర్హత లేదు**

**-రూ.75లక్షల వ్యయంతో దళితబంధు యూనిట్ల పంపిణ**

*మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త* తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ది సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు అవసరమైన నిధులను సాధించడంలో ముందుంటానని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు మైదానం 75మంది లబ్ధిదారులకు సుమారు 7.5కోట్ల వ్యయంతో రవాణా విభాగంలో మంజూరైన దళితబంధు యూనిట్లను రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, రాష్ట్ర అగ్రోస్ అభివృద్ది సంస్థ చైర్మన్ తిపర్తి విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ దళితులు సమాజంలో తలెత్తుకొని తిరిగేలా తమ జీవన ప్రమాణాన్ని మెరుగుపర్చేకునేందుకు ముఖ్యమంత్రి కెసిఅర్ వినూత్న పథక రూపకల్పనే





దళితబంధు పథకమన్నారు. నియోజకవర్గానికి 10కోట్లతో వందమంది దళితబంధు మంజూరయ్యాయన్నారు. విద్య, ఉద్యోగాల్లోనే కాకుండా ప్రభుత్వం అందజేసే వివిధ లైసెన్సులు, కాంట్రాక్టర్లలో దళితులకు రిజర్వేషన్ కలిపించిన ఘనత ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ది, సంక్షేమ పథకాలు దేశానికే అదర్శంగా నిలిచాయన్నారు. నియోజకవర్గంలో లిఫ్టుల అభివృద్దితో పాటు విద్యుత్ కోతల నియంత్రణకు యాద్రాది పవర్‌ప్లాంట్‌తో పాటు అన్ని మండలాల్లోని మౌళిక సదుపాయల కొరకు సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణంతో పాటు పల్లె ప్రకృతి వనాలు, వైకుంతదామాలు, వననర్సరీలు, బృహాత్‌పల్లె ప్రకతి వనాలు ఏర్పాటు చేశామన్నారు. మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళితో వందలాది కోట్ల నిధులను వెచ్చించి స్లమ్ ఏరియాల, శివారు వార్డుల అభివృద్దితో పాటు పట్టణంలోని ప్రాంతీయ అసుపత్రి పురోగాభివృద్దిలో భాగంగా 100 పడకల నుండి మరో 100 పడకలకు పెంచనున్నట్లు తెలిపారు. మినీ స్టేడియం నిర్మాణ పనులకు రూ.6కోట్లు మంజూరయ్యాయని, యుద్దప్రాతిపదికన పూర్తి ప్రజలకు త్వరలో మనగడలోకి తెసాస్తమన్నారు.అనంతరం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ మాటాడుతూ అట్టడుగు వర్గాలకు అధికారం అందించేందుకు ప్రభుత్వం ముందుందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి కెసిఅర్ ప్రత్యేక చొరవతో తనను రాజ్యసభ్యున్ని చేశారన్నారు. నియోజకవర్గంలో పల్లె, బస్తీదవాఖాలు ఏరాప్టుతో పాటు ప్రభుత్వ వైద్యానికి ప్రజలకు చేరువ చేసేందుకు ఈ కార్యక్రమంలో జడ్‌పి వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి , ఎంపిపిలు బాలాజీనాయక్, పోకల శ్రీవిద్య, రాజు, దీరావత్ నందినిరవితేజ, పుట్టల సునితకృపాయ్య, జడ్‌పిటిసిలు లలితాహతీరాం, సేవ్యానాయక్, ఇరుగు మంగమ్మవెంకటయ్య, ఎస్‌సి కారోప్రేషన్ జనరల్ మేనేజర్ అనంద్‌కుమార్, ఇడి శ్రీనివాస్‌నాయక్, జడ్‌పి కో-అపష్న్ సభ్యులు మోసిన్‌అలీ, నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, నూకల హన్మంతరెడ్డి , పెద్ది శ్రీనివాస్, పతిత్తపాటి నవాబ్, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కూరాకుల చిన్నరామయ్య, పాలుట్ల బాబయ్య, సోము సైదిరెడ్డి, వీరకోటిరెడ్డి , మల్లేష్‌గౌడ్, వినోద్‌నాయక్, అరీ్డఓ చెన్నయ్య, ఎంపిడిఓ గారలపాటి జ్యోతిలక్ష్మి,దండా జితేందర్‌రెడ్డి, సర్పంచులు బారెడ్డి అశోక్‌రెడ్డి, చౌగాని బిక్షంగౌడ్‌తో పాటు పలువురు ఎంపిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
నల్గొండ, నల్గొండ రూరల్,
నల్గొండ క్రైం, మునుగోడు,
మునుగోడు రూరల్.
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజనల్ మేనేజర్
సెల్ : 8008003364